

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

1

08 పేజీలు | మంగళవారం 31 అక్టోబర్ 2023 | www.navatelangana.com



ఆలోచించి ఓటు వేయండి.. అభివృద్ధికి పట్టం కట్టండి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు
మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు
బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

వివరాలు 2లో..



ధరలు తగ్గించకుంటే గుణపాఠం తప్పదు

: ఐద్వా

వివరాలు 3లో..



ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బంధీ చర్యలు

- భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్

నవతెలంగాణ - భూపాలపల్లి /ములుగు /జనగామ కలెక్టరేట్/ వరంగల్/ సుబేదారి

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి ఆయన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధత పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈసందర్భంగా నితీష్ వ్యాస్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రిటర్న్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. మనకు వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలను ఆన్ లైన్ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాల న్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవస రమైన బ్యాలెట్ పేపర్ల తయారీ బ్యాలెట్ యూనిట్లు పోస్టల్ బ్యాలెట్స్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాల భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ప్రత్యేక వసతుల కల్పన పై శ్రద్ధ వహించాలని అన్నారు. సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన

మిగతా 2లో...

దివ్యాంగుల దిక్సూచి కేసీఆర్

- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి



నవతెలంగాణ- హన్మకొండ

దివ్యాంగులకు దిక్సూచి సీఎం కేసీఆర్ అనిప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయుల సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలోని దివ్యాంగులు అందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని మళ్లీ తిరిగి రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వికలాంగులకు పెన్షన్ సరిపోయేంత ఇవ్వలేదని అన్నారు. కనీసం వారి అవసరాలు కూడా తీరే పరిస్థితి అప్పట్లో లేదని అన్నారు. పెన్షన్ల పెరుగుదల కోసం అప్పుడు శాసనసభ్యుడిగా ఉన్న నేను వారు ఎర్ర టెండలో కాలోజీ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు వికలాంగులు అందరూ

మిగతా 2లో...





ప్రజాసేవ చేసేందుకే...

విదేశాల నుండి వచ్చా

- పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజాసేవ చేసేందుకే అమెరికా నుండి పాలకుర్తికి వచ్చానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి పర్యటన సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో పాటు యశస్విని రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతంపలికారు. అనంతరం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో యశస్వినిరెడ్డితో పాటు ఝాన్సీరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి లకు కార్యకర్తలు, అభిమానులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిరిసిల్ల రాజయ్యతో కలిసి

మిగతా 2లో...



ప్రజలే తరిమికొడితే

కేసీఆర్ అడ్రస్ గల్లంతే

- ఏఐసీసీ పరిశీలకురాలు చారులత
- కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి, మన నీళ్ళు, నిధులు, నియామకాలు వస్తాయని నమ్మబలికి గద్దెనెక్కిన కేసీఆర్, ఇచ్చిన హామీలను విస్మరించి మరలా అధికారంలోకి రావాలని కలలు కంటున్నాడని తెలంగాణ ప్రజలు తరిమికొడితే ఈ సారి కేసీఆర్ అడ్రస్సు గల్లంతవడం ఖాయమని ఏఐసీసీ పరిశీలకురాలు చారులత, కాంగ్రెస్ నియోజక వర్గ అభ్యర్థి సింగపురం ఇందిర వ్యాఖ్యానించారు. సోమవారం మండలంలోని రాఘవా పూర్, మీదికొండ, కొత్తపల్లి గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించి, తర్వాత రచ్చబండ పేరిట ప్రజల

మిగతా 2లో...

c m y k

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం అక్టోబర్ 31, 2023 www.navatelangana.com

ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు

మొదటి పేజీ తరువాయి...

గ్రీవెన్స్ కమిటీ 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయం లో ఐటి అధికారులకు సమాచారం సమాచారం అందించాలని అన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ,ఆర్డీఈఓ రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, డీసీఓ సర్దార్ సింగ్, డిప్యూటీ సీఈఓ రమాదేవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీపీఆర్ఓ రఫిక్, తహసీల్దార్లు విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు. జనగామ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, ఎసిపి దేవేందర్‌రెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్ కుమార్, రాంప్రసాద్, దుర్గారావు, ఏఓ రవీందర్ పాల్గొన్నారు. హన్మకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అర్.డి. ఓ లు రమేష్,శ్రీనివాస్, డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్‌కుమార్, డీసీఓ నాగేశ్వరావు పాల్గొన్నారు. వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, తూర్పు నియోజకవర్గం రిటరింగ్ అదికారిగా మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, వర్ధన్నపేట రిటర్నింగ్ అదికారిగా జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వాకాడే, నర్సంపేట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారిగా నర్సంపేట్ ఆర్డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణ

వీడియో కాన్ఫరెన్స్ ఆనంతరం జిల్లాలో నియమించిన వివిధ ఎన్నికల ఎంసీసీ, వీవీటీ వీఎస్‌టీ, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, టీమ్ లతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య సమీక్షించారు. నామినేషన్లు నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్నందున, ముందస్తుగా ఎన్నికల సిబ్బందికి నిర్వహణలో బాగంగా మూడు నియోజక వర్గాల మొత్తం సిబ్బంది 2036 కాగా 106 వర్ధన్నపేట తూర్పు నియోజక వర్గంలో లాల్ బహదూర్ కాలేజీలో,103- నర్సంపేట లోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టక్నాలజీలో,107- వర్ధన్నపేట నియోజక వర్గం లో వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ లో ట్రైనింగ్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించ నున్నట్లు తెలిపారు. నామినే షన్లు దాఖలు చేయడానికి అభ్యర్థి తో సహా 5 గురు సభ్యులు మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోనికి అనుమతి కలదని అన్నారు. ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండ రిటర్నింగ్ అధికారులు పాటించాలని, నామినేషన్ల స్వీకరణ డిజిటల్ గడియారం ఏర్పాటు చేయాలని అన్నారు. ఎంసీసీ నోడల్ అధికారి పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ బాలకష, ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి పుష్పలత, జిల్లా కొ-ఆపరేటివ్ అధికారి సంజీవ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్,ఎన్నిక ల సూపరిం డెంట్ విశ్వ నారాయణ పాల్గొన్నారు.

ప్రజాసేవ చేసేందుకే అమెరికా నుండి వచ్చా

మొదటి పేజీ తరువాయి...

యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని అన్నారు. అమెరికాలో ఉన్నప్పటికీ మా కుటుంబానికి పాలకుర్తి పట్ల ప్రేమానురాగాలు ఉన్నాయని అభివద్ధి చేయాలనే దృఢ సంకల్పం ఉన్నదని తెలిపారు. సాధారణ ఎన్నికలకు 30 రోజుల సమయం మాత్రమే ఉందని కార్యకర్తలందరూ 30 రోజులపాటు శక్తి వంచన లేకుండా కష్టపడాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో గత 30 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచామని తెలిపారు. పాలకుర్తి ప్రజలే కాంగ్రెస్ పార్టీ బలం బలగమని పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. పాలకుర్తి ప్రజల అండదండలతో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తానని భరోసా ఇచ్చారు. మహిళ అని చూడకుండా అధికార పార్టీ నాయకులు అనేక ఇబ్బందులకు గురి చేశారని అక్రమ కేసులు బనాయించారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్గా దుర్మార్గపు పాలనను అంతమందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశాన్ని రాష్ట్రాన్ని రక్షించుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వంరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపాక సత్యనారాయణ హమ్యా నాయక్ కుమారస్వామి గౌడ్ సురేష్ నాయక్ రాజేష్ నాయక్ హరీష్ లతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జనతా ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-పలిమెల



మండల కేంద్రంలో అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న జనగామ పుష్పకి యువ జనత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది బుద్ధార్తి నవీన్, జల్లారం సర్పంచ్ హరీష్, ఫౌండేషన్ సభ్యులు రాజు, జనగామ సురేష్, వినోద్, వంశీ, ప్రభాకర్ పాల్గొన్నారు

దివ్యాంగులకు దిక్సూచి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

ధర్నా చేసిన సందర్భాన్ని గుర్తుచేస్తూ,వారికి మద్దతుగా నిలబడి పోరాడానన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మనసున్న మారాజు ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ రూ.500 నుండి రూ. 2000 చేసాడని అన్నారు. తర్వాత రూ.3000కు పెంచి, మొన్నటికి మొన్న రూ.4016 చేసిన ఘనత కేసిఆర్ కు తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మేనిఫెస్టోలో ఎన్నికల తర్వాత 6 వేల వరకు పెన్షన్ ను పెంచిన ఘనత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే కాకుండా దివ్యాంగులకు గహలక్ష్మి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ, అండగా ఉన్నటువంటి ప్రభుత్వానికి దివ్యాంగులంతా అండగా ఉండాలన్నారు.ఇప్పటికే మీ అందరి ఆశీర్వాదంతోని, నాలుగు సార్లు గెలిచారని, ఇప్పుడు కూడా మీ యొక్క ఆశీర్వాదంతోని, నమ్మకంతో కేసీఆర్ బీఫామ్ ఇచ్చారని అన్నారు. మిమ్మల్ని చూస్తే అత్యధిక మెజారిటీతో గెలుస్తాననే ధీమాను వ్యక్తం చేశారు. గతంలో కన్నా ఎక్కువ మెజారిటీతో గెలుస్తానని,కాంగ్రెస్, బిజెపి అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్నప్పటికీ ఇంత గొప్పగా సంక్షేమ పథకాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు.దేశ ప్రజలందరూ కేసీఆర్ వైపు,తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారని, తెలంగాణ మోడల్ ను కోరుకుంటున్నారని అన్నారు. ఎక్కడికెళ్లిన కేసీఆర్ భరోసాను ఆదరిస్తూ, మీ వెంట ఉన్నామని మీకు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని భరోసానిస్తున్నారని అన్నారు.ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క దాస్యం వినయ్ భాస్కర్ ల ఒక్కో కేసీఆర్ ల, ఒక్కో కేటీఆర్ ల, విస్తత ప్రచారం చేసి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తేవాలన్నారు. దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సమాజానికి మేలు చేస్తున్నారని, వారి పెన్షన్లను దఫ దఫాలుగా పెంచినటువంటి ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేసీఆర్ ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.పెన్షన్లు పెంచడమే కాకుండా డబుల్ బెడ్ రూమ్, గహలక్ష్మి మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వికలాంగులకు 5 శాతం ఇస్తున్నటువంటి ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. దివ్యాంగులకు మొదట రూ. 500 నుండి రూ.4016 పెంచిన ఘనత కే సి ఆర్ దే అని,రాబోయే ప్రభుత్వంలో రూ. 6000 పెంచేందుకు కేసీఆర్ హామీ ఇచ్చారని అన్నారు.గడిచిన తొమ్మిది సంవత్సరాలలో వికలాంగుల పెన్షన్లకు దాదాపు రూపాయలు రూ.10,300 కోట్లు కేటాయించారని,వాటిని వివిధ రకాలుగా వికలాంగుల కోసం ఉపయోగించామని తెలిపారు. వికలాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతిని కూడా రూ.1,25,000 నుండి రూ.2,25,000 వరకు పెంచినటువంటి ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపింది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాబట్టి, బీఆర్ఎస్ పార్టీకి వీరంతా కూడా అండగా ఉండి మూడవసారి మళ్లీ కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ ఇన్చార్జ్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు విజయలక్ష్మి,మానస రాంప్రసాద్, వేముల శ్రీనివాస్,సోదా కిరణ్, లింగుదారి రాజేశ్వరరావు, నడిపల్లి శ్రీధర్ రావు, మహమ్మద్ మున్నా,జన్ను రాజు, శ్రీకాంత్, అమర్, నవీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి.. అభివృద్ధికి పట్టం కట్టండి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు

మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు

మీ ఆడబిడ్డను ఆశీర్వదించి, ఓటు వేసి గెలిపించండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- తాడ్వాయి

ఎవరికి ఓటు వేస్తే ఇక్కడి పేదల సంక్షేమానికి ఉపయోగపడుతుందో ఆలోచించి ఓటు వేయాలని ములుగు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు(బాబు), మాజీ జెడ్పీ చైర్మన్ తాడ్వాయి ఇన్చార్జి సాంబారి సామ్మా రావు లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండగలం మల్లయ్య ఆధ్వర్యంలో, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మేడారంలోని సమ్మక్క- సారలమ్మ వనదేవతలను దర్శించుకుని, బడే నాగజ్యోతికి మద్దతుగా వారు ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ముందుకు వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థిగా బడే నాగజ్యోతి ని నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమానికి కషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే బిజెపి, కాంగ్రెస్ లు వస్తాయి అని, వారి మాయ మాటల కు మోసపోవద్దు అని అన్నారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి మీ సంక్షేమాన్ని, అభివద్ధిని పట్టించుకునే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. మీ ఆడబిడ్డను ఆశీర్వదిం చండి, ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు, మీ సేవకు అంకితమై నిరంతరం మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ఆశీర్వదించండి, ములుగు నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తానని పేర్కొన్నారు. పేద, పీడిత తాడిత



ప్రజల కోసం అడవి బాట పట్టి ఉద్యమంలో ప్రజాసేవకు అంకితమై ప్రాణాలర్పించిన బడే ప్రభాకర్ అన్న అలియాస్ నాగేశ్వరరావు కూతురిని ప్రజాసేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి చేతులెత్తి దండం పెట్టుకుంటూ ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజలు బతుకమ్మలతో స్వాగతం పలికి, మంగళ హారతులతో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి బ్రహ్మరథం పట్టారు. ఆదివాసీ నత్యాలు, డోలు, డప్పు వాయిద్యాలతో ప్రచారం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, మండల అధ్యక్షులు మల్లయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు గడ్డం అరుణ, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి రామసహం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, ముంద్రాతి రాజశ్రీ, నువ్వు శెట్టి రమేష్, సర్పంచులు గొంది శ్రీధర్, గుర్రం రమాసం రెడ్డి, చిడం బాబురావు, నాయకులు గజ్జల మహేష్, ఏటూర్ నాగారం పిఏసి ఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్, డేగల సలేందర్ ఆలేటి ఇంద్రారెడ్డి, బండారు చంద్రయ్య ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే తరిమికొడితే కేసీఆర్ అడ్రస్ గల్లంతే

మొదటి పేజీ తరువాయి...

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము కూలీనాలీ చేసి, తమ పిల్లల్ని చదివిస్తే ఉద్యోగాలు లేక ఇక్కట్లు పడుతున్నారని, డబల్ ఇండ్లు రాలేదని, పెంచినామన్న పింఛన్లు అందడం లేదని తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి చారులత, ఇందిర మాట్లాడుతూ ప్రజలతో కష్టసుఖాలు పంచుకుందామని, తెలంగాణ వచ్చి పదేళ్ళయిన ప్రజలకష్టం తీరలేదని, 60 ఏళ్ల కళ సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మదని, కాంగ్రెస్ పార్టీకి ఇరురాష్ట్రాల్లో తీవ్రనష్టం వాటిల్లుతుందని తెలిసినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని అన్నారు. కేసిఆర్ బంగారు తెలంగాణ పేరుతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నీళ్లు, నియామకాలు, నిధులని చెప్పి అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. కూర్చొని తిన్న తరగని సంపద తెలంగాణలో ఉన్నదని చెప్పి, ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి లక్ష కోట్ల మిగులు బడ్జెట్ ప్రజల ఆస్తులను హరించి, కుటుంబ పాలన సాగించి, రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పుచేసి, ప్రతి ఒక్కరికి పై రెండు లక్షల అప్పుతో, ప్రతి ఇంటిని తాగుబోతుల కుటుంబంగా మార్చి, మహిళల పాలిట శత్రువుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గల్లీగల్లీకో బెల్టు షాపు, ఎక్కడపడితే అక్కడ మద్యం అమ్మకాలు చేపట్టి పేద ప్రజల జీవితాలను ఛిద్రంచేసే పనిలో, కేసీఆర్ దుర్మార్గపు పాలన సాగిస్తూ, ఇచ్చిన హామీలను విస్మరించి మరోసారి మోసం చేసి చూస్తున్నాడని దుయ్యబట్టారు. ఉచిత కరెంటు పేరిట మభ్యపెడుతూ అధిక బిల్లులు దండుకుంటున్నాడని అన్నారు. ఇంటికో ఉద్యోగమని నమ్మబలికి యువత జీవితాలతో చెలగాటం ఆడుకున్న దుర్మార్గపు చరిత కలిగిన పార్టీ బీఆర్ఎస్ అని మండిపడ్డారు. కూలినాలి చేసుకుంటున్న తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టలేక, నౌకరిరాక నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.స్వరాష్ట్ర సంపదతో కేసీఆర్ కుటుంబం లబ్ది పొందుతున్నదని, బిడ్డకు 350 కోట్లతో ఇల్లు, కొడుక్కి వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్, తండ్రికి 1500 ఎకరాల ఫామ్ హౌస్ తో విలాసవంతమైన జీవితం గడుపుతున్నరని విమర్శించారు. పేద విద్యార్థిని ప్రవళిక నాలుగు పరీక్షలు రాసిన ఫలితం లేకుండా పోయేసరికి ఆత్మ హత్య చేసుకుంటే, కేటీఆర్ ప్రేమ వ్యవహారంతో చనిపోయిందనడం దారుణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసు గాలి బలంగా వీస్తున్నదని, నియోజకవర్గంలో రాజకీయ దాహంతో కడియం, రాజయ్య విమర్శలకు తప్పా, ప్రజలకు మేలు చేసిందని ఏమీ లేదన్నారు. రైతు ఋణమాఫీ, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘనతని అన్నారు. ప్రజలు నమ్మి కారు గుర్తుకు ఓటువేస్తే ఆంధ్రులకైనా, మరెవరికైనా కేసీఅర్ తెలంగాణను అమ్మి ప్రజల్ని నట్టేట ముంచడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తోందని, చెప్పేది చేసి తీరుతుందని అన్నారు. రాష్ట్రంలో భవిష్యత్ తరాలు బాగుపడాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | అక్టోబర్ 31, 2023

సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలి అని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ సూచించారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ సిబ్బందికి, సామాజిక తనిఖీ బృంద సభ్యులకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. నేటి నుండి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో సెప్టెంబర్ 1,2021 నుండి మార్చి 31 ,2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల పై తనిఖీకి రానున్నాయని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు రికార్డులను సకాలంలో అప్పగించి, సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ బందాలకి సహకరించాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్,ఎపిఒ సుశీల్ కుమార్, ఎస్ఆర్పి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించకుంటే గుణపాఠం తప్పదు

- ఐద్వా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-మట్టెవాడ



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు దించకుంటే మహిళలు తమ ఓటుతో బుద్ధి చెప్పి మిమ్మల్నే దించేస్తారని ఐద్వా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నలిగంటి రత్నమాల హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ఉల్లిగడ్డ నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ఐద్వా కరీమాబాద్ ఏరియాకమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు ధరలను పెంచి మూలిగే నక్కపై తాటిపండు చందంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఒకవైపు యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టడుతుంటే మరోవైపు ధరలు పెంచడం సరైందికాదన్నారు ధరలు పెంచడం వల్ల పేదలు మధ్యతరగతి వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కు పేదల ఓట్లు కావాలి గాని వారి ఇబ్బందులు పట్టవా ? అని ప్రశ్నించారు. గద్దెనెక్కి 10 సంవత్సరాలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చిన పాపాన పోలేదని నిత్యావసర సరుకుల ధరలు ఉప్పు పప్పు బియ్యం నూనె విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచారని మండిపడ్డారు. ఇకనైనా పెంచినధరలు దించకుంటే ప్రభుత్వాలను ప్రజలే దించుతారని పాలకులకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ ధర్నాలో ఐద్వా ప్రెసిడెంట్ ఎ.వాణి, సెక్రటరీ దివ్య, ఎండి బేగం, రజిత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్యంపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ (తూర్పు)106-నియోజక వర్గ పరిధి లోని టిఎల్ఎఫ్ లకు సోమవారం మెప్మా ఆధ్వర్యం లో జిడబ్ల్యుఎంసి మెప్మా కార్యాలయంలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్పిలు), ఓబిలకు ఎస్విఈఈపి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)-2023 పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిడబ్ల్యుఎంసి టిపిఆర్ఓ, నియోజక వర్గ నోడల్ అధికారి కోలా రాజేష్‌కుమార్‌గౌడ్ అవగాహన కలిగిస్తూ టిఎల్ఎఫ్, ఆర్పిలు, ఓబిలకు ఎన్నికల నియమావళి, ప్రక్రియ పై కనీస అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక బృందాలకు ఆర్పిలు, ఓబిలు ఓటు హక్కు, ప్రాధాన్యత పై ప్రజల్లో ముఖ్యంగా యువకుల్లో చైతన్యం కలిగించి ఎన్నికల ప్రక్రియలో ఓటుహక్కు వినియోగించు కొనేలా ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం టిఎల్ఎఫ్, సిఒలు, ఆర్పిలు, ఓబిలచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఒ నాగరాజు, టిఎల్ఎఫ్‌లు పాల్గొన్నారు.

సీస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



సీస్ పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించాలని మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో సీస్ పరీక్ష కేంద్రాల ప్రధానోపాధ్యాయులు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేట్ లెవల్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే సేస్ పరీక్ష నవంబర్ 3 వ తేదీన ఎన్‌సిఈఆర్టీ, ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షను పకడ్బందీగాని ర్వహించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలను జారీచేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లను పరిశీలించి విద్యావ్యవస్థ తీరును అంచనా వేయుటకు ఈ సర్వే పరీక్షను నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్సుపర్సన్ బాసాని రాయపురెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు మనుపాటి పాపమ్మ,బోయినపల్లి ప్రభాకర్‌రావు, హెచ్‌ఎంలు ప్రసన్నలక్ష్మీ, సలీం, రవీందర్, జ్యోతి, యాకయ్య, వెంకన్న, కట్టస్వామి, ఇంద్రయ్య, ఈర్య, ఎల్లయ్య, హమీద భాను, దేవి, వెంకటేశ్వర్లు, విజేందర్, రవి, రమేష్, సంతోష్‌కుమార్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం చేస్తే తగిన గుణపాఠం చెబుతాం

- నర్సంపేట పట్టణంలో పెద్దికి బలమైన మెజార్టీ తీసుకువస్తాం
- మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్లు



నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపల్ పాలకవర్గంపై దుష్ప్రచారాలు చేస్తే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, వైస్‌చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు చెందిన వారు మున్సిపల్ కౌన్సిలర్ ల పట్ల తప్పుడు ప్రచారానికి దిగుతుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నర్సంపేట పట్టణం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తాను ఎమ్మెల్యేగా ఉన్నకాలంలో చేసింది ఏమిటో చెప్పకోలేక తన అనుయాయులతో కౌన్సిలర్‌లపై బురుదచల్లడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. తామెవరము ఇతర పార్టీల వైపు తొంగి కూడా చూసింది లేదన్నారు. ఎమ్మె ల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేటకు జిల్లా ఆసుపత్రి తీసుకొచ్చినందుకు పార్టీ మారాలా..? లేదా మెడికల్ కాలేజ్ మంజూరు చేసిందుకు మారాలా...పాకాలకు గోదావరి నీళ్ల తీసుకొచ్చినందుకు మారాలా...గురుకులాలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉచిత చదువుల అవకాశం కల్పించినందుకు, లేదా కోట్లనిధులను తీసుకొచ్చి కులసం ఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నం దుకు పార్టీ మారాలో చెప్పాల న్నారు. ప్రతి వార్డుకు రూ.50నుంచి 80 లక్షల నిధుల మంజూరు చేసినందుకు పార్టీ మారాలా..? ఇంతటి అభివృద్ధి ప నులు చేస్తూ ప్రజలకు క్యాంప్ కార్యాలయంలోనే అందుబాటులో ఉంటూ నిత్యంసేవలందిస్తున్న ఎమ్మెల్యేకు తాము దూరమెలా అవుతామని ప్రశ్నించారు.

ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి ఈ నియోజకవర్గానికి చేసిందేమిటో ముందుగా ప్రజలకు చెప్పి ఓటు అడుగాలన్నారు. నాడు ఎమ్మెల్యేగా పదవీ లేకున్నా ప్రభుత్వం నుంచి మాధన్నపేట చెరువును మినీట్యాంకు బండ్‌గా తీర్చిదిద్దడానికి రూ.7కోట్ల నిధులు తీసుకొస్తే దొంతి కాంట్రాక్టు పనులు చేజిక్కించుకొని చేయకుండా వొదిలేసింది నిజమం కాదా అన్నారు. కేవలం రూ.2 కోట్ల విలువ జేసే పనులు చేసి రూ.7కోట్ల బిల్లులు కాశాడని ఆరోపించారు. ఎన్నికల్లో ఏం చేశారో చెప్పుకొనే ధైర్యంలేక తమ పార్టీలో చిచ్చు పెట్టేందుకు తప్పుడు ప్రచారాలకు ఒడిగట్టారని దుయ్యబట్టారు.

ఈ కుయుక్తులను ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు ఎమ్మెల్యే గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి అధిక మేజార్టీని ఇస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిల ర్‌లు దార్ల రమాదేవి, శీలం రాంబాబు, నాగిశెట్టి పద్మప్రసాద్, ఎండి.పాషా, జు ర్రురాజుయాదవ్, గోల్యానాయక్, బానాల ఇందిర, గందె రజిత, వేల్పుగొండ పద్మరాజు, రామ సహాయం శ్రీదేవి, కోఆప్షన్ సభ్యులు కొంకిస జ్ఞానసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తు ఆలోచించి ఓటు వేయాలి : నన్నపనేని

నవతెలంగాణ-కాశిబుగ్గ



మీఓటు విలువ మీపిల్లల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని కాబట్టి ఆలోచించి ఓటేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం ఎల్బీనగర్ లోని కాస్మో ఫంక్షన్ హాల్ లో మైనారిటీ మతపెద్దలు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే నరేందర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు తరాలకు విద్య ఉద్యోగ ఉపాధి కల్పన జరగాలి తప్ప కత్తులు కటార్లు కాదన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా ఒక్కొకఅడుగు ముందుకు వేస్తూ సాగుతున్నట్లు తెలిపారు. 55ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు ఈప్రాంతాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తాను ఎమ్మెల్యేని అయ్యాక ఈ ప్రాంతానికి కలెక్టరేట్ తీసుకువచ్చినట్టు గుర్తు చేశారు. రూ.1250 ఓట్లతో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని అదేవిధంగా నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 7గురుకుల పాఠశాలను ఇలా ఎన్నో ఈ ప్రాంతానికి తీసుకువచ్చినట్టు తెలిపారు. కరోనా కష్టకాలంలో నాప్రజలు బాగుండాలని మూడు మాస్కులు ధరించి ప్రజల కోసం తిరిగి అవసరమైన వారికి బెడ్స్, రెమెడీసివర్ ఇంజక్షన్ ఇప్పించి 25 వేల మందికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇపుడు ఓట్లకోసం వస్తున్న నాయకులు కరోనా సమయంలో ఒకరు పొర్టీలో ఉంటే మరొకరు ఫామ్‌హౌస్‌లోఉన్నారని విమర్శించారు. ముస్లింల ఆత్మాభిమానాన్ని కాలరాసి అవమాన పరిచి ఇష్టానుసారంగా మాట్లాడిన బిజెపి, ఇతర పార్టీల నాయకులను లెక్క చేయవద్దన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ ఫుర్కాన్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు అనిల్, మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

బలహీనవర్గాలకు అందని సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ నాయకుడు జన్ను పరంజ్యోతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు అందని ద్రాక్షగా మారాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి అన్నారు. సోమవారం దేశాయిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని, బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలు విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే బిఆర్ఎస్ పాలనలో ప్రజలు కలలుగన్న బంగారు తెలంగాణ సాకారం కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండో జాబితాలో వర్ధన్నపేట నియోజకవర్గ టికెట్ తక్కువ జనాభా కలిగిన సామాజిక వర్గానికి కేటాయించడం వల్ల మాదిగ సామాజిక వర్గం అసంతృప్తికి లోనైనట్లు తెలిపారు. వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తన వంతుకృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ హాయంలో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ ఐదేళ్లకే పిల్లర్లు కుంగిపోవడం వాళ్ల కమిషన్ల కక్కుర్తికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జన్ను అరుణాకర్, మాదగాని కిషోర్, జన్ను మాధవ్, గిన్నారం రాజు, జన్ను రాజేశ్వర్, మాదాసి సుమన్ పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో ఆధారాలు లేని రూ.2.11లక్షలు సీజ్

నవతెలంగాణ-ఖానాపురం



వాహన తనిఖీల్లో సరియైన ఆధారాలు లేని రూ. 2.11లక్షలు పోలీసులు సీజ్ చేసిన సంఘటన మండల పరిధిలోని మంగళవారిపేట చెక్ పోస్ట్ వద్ద నెలకొన్నది. స్థానిక ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని మంగళవారిపేట సమీపంలో వరంగల్-మహబూబాబాద్ జిల్లాల సరిహద్దున చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. పోలీసుల వాహన తనిఖీల్లో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా నివాసి గుగులోతు మోహన్ వద్ద సరియైన ఆధారాలు లేని రూ.2,11,000లు గుర్తించి ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సరైన ఆధారాలు నగదు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం
అక్టోబర్ 31, 2023

అవినీతిపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలి



నవతెలంగాణ-దామెర

కేంద్ర సంస్థలలో ఏ స్థాయిలో అవినీతి జరిగిన ప్రతి పౌరుడు నిర్భయంగా సెంట్రల్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని పవర్ గ్రిడ్ డీజీఎం డి.సమ్మయ్య అన్నారు. మండలం ఒగ్లాపూర్‌లోని పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక వారోత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామస్తులకు అవినీతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ అవినీతికి తావు లేనివిధంగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతి పెల్లి శ్రీధర్‌రెడ్డిని వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎం.సత్తిబాబు, డిప్యూటీ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ ఇంజనీర్ సిహెచ్ సంపత్, గ్రామస్తులు కిన్నెర రమేష్, అఖిల్ పాషా, పోరండ్ల సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పొన్నంకు అభివృద్ధి కనబడడం లేదా

- జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు హుస్నాబాద్‌లో చేసిన అభివృద్ధి కనబడడం లేదా అని హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందుకు తెలంగాణ వచ్చిన తర్వాత హుస్నాబాద్‌లో ఏం జరిగిందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు హుస్నాబాద్ నియోజకవర్గం మొత్తం ఎడారిగా, మెట్ట ప్రాంతాలుగా కనీసం ఆరుతడి పంటలు కూడా వేయని పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం గోదావరి జలాలతో దేవాదుల రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రెండుపంటలు సమృద్ధిగా పండిస్తున్నారు అని తెలిపారు. 2011లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్నం ప్రభాకర్‌గౌడ్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అలిరెడ్డి ప్రవీణ్ రెడ్డిలు ఏం అభివృద్ధి చేశారో ఒక్కసారి పరిశీలించుకోవాలన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ 2014లో ఎన్నికైన తర్వాత అప్పటినుండి ఇప్పటివరకు ఏం అభివృద్ధి పనులు చేశాడో లెక్కలతో సహా చెబుతామని బహిరంగసవాల్ విసిరారు. కరీంనగర్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఓడిపోయి హుస్నాబాద్‌కు వచ్చాడు అన్నారు. కరీంనగర్‌లో బీసీలు లేరాఅని ప్రశ్నించారు. రాజకీయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అంత సౌమ్యుడు దొరకడని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ నగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, రైతు బంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ హెల్హూరి స్వామి, హుజురాబాద్ మార్కెట్ డైరెక్టర్ తంగడ మహేందర్, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు అలకొండ రాజు, జూపాక జడ్సన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరెందరికో ప్రాణదానం

- ఈస్‌జోన్ డీసీపీ రవీందర్

నవతెలంగాణ-పరకాల



రక్తదానం మరెందరికో ప్రాణదానమని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ అన్నారు. సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవ పురస్కరించుకొని ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిఎంఆర్ గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ప్రమాదం జరిగినా బాధితులకు రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని, మరికొందరికి ప్రాణాలను సైతం నిలబెడుతుందని అన్నారు. రక్తదానం చేయడం అన్ని దానంలోకల్లో గొప్పదన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్ తో పాటు డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు ,పోలీస్ సిబ్బంది ,బిఎస్ఎఫ్ జవాన్లు సైతం రక్తదానం చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన డివిజన్ పోలీస్ బందాన్ని అభినందించారు . ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పరకాల, ఆత్మకూర్, శాంపేట, దామెర, నడికుడ సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో పాటు ఆయా గ్రామాల యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

పత్తి కొనుగోలులో దళారుల గోల్‌మాల్





- ఎలక్ట్రానిక్ కాంటాలో రిమోట్ సెన్సార్
- క్వింటాల్‌కు 70 కిలోల తూకం
- అడ్డంగా దొరికిపోయిన మోసగాళ్లు
- నాగారంలో ఘరాన మోసగాళ్లకు దేహశుద్ధి చేసిన రైతులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు అడుగడుగున మోసాలే. అన్నింటిని తట్టుకొని చేతికి వచ్చిన పంటకు కనీసం గిట్టుబాటు ధర రాక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఓ పక్క ప్రభుత్వం సకాలంలో రైతుల వద్ద పంట కొనుగోలు చేయకపోవడంతో మరోపక్క దళారుల చేతిలో రైతులు దగాపడుతున్నారు. రైతుల అవసరాలను గుర్తించిన దళారులు తూకంలో మోసాలకు పాల్పడుతూ నిలువునా ముంచుతున్నారు. ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిన పంటకు సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో రైతులు తమ అవసరాల కోసం దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అవకాశంగా తీసుకున్న దళారులు తూకంలో మోసాలకు పాల్పడుతూ నిలువుదోపిడి చేస్తు న్నారు. రిమోట్ సెన్సార్‌తో ఎలక్ట్రానికి కాంటాను విని యోగించి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యాపారు లు అడ్డంగా దొరికిపోయి తన్నులు తిన్న ఘటన సోమవారం నాగారంలో చోటు చేసుకుంది.

బాధితుల కథనం ప్రకారం కమలాపూర్ మండలం శ్రీరాములపల్లెకు చెందిన వెంకన్న అనే దళారి తన తోటి దళారితో కలిసి నాగారం గ్రామంలో రైతుల వద్ద ప్రత్తి కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎక్కువ మంది రైతులు ప్రతి సంవత్సరం వారు పండించిన ప్రత్తిని ఈ దళారులకే విక్రయిస్తున్నారు. అయితే సోమవారం కూడా యదావిధిగా వెంకన్న తన తోటి దళారితో కలిసి గ్రామంలోని రైతుల వద్ద ప్రత్తి కొనుగోలు చేస్తున్నాడు. రైతులు పండించిన ప్రత్తిని దళారికి విక్రయిస్తున్నారు. దీంతో రైతులు తమ ప్రత్తి విక్రయం చేస్తుండగా తూకంలో తేడా కనిపించింది. దీంతో రైతులు తూకాన్ని పరిశీలించి చూడగా వెంకన్నతో పాటు వచ్చిన మరో వ్యక్తి తనచేతిలో ఉన్న రిమోట్‌తో ఎలాక్ట్రానిక్ కాంటాను సెట్‌చేస్తున్నట్లు గమనించారు.

వెంటనే రైతులు తేరుకొని దళారులను నిలదీసి దేహశుద్ధి చేయగా విషయం వెలుగులోకి వచ్చింది. దళారులు తాము చేస్తున్న తప్పును ఒప్పుకోవడంతో ఆగ్రహించిన తోటి రైతులు తలో చేయి వేసి దళారులకు దేహశుద్ధి చేశారు. అంతేకాకుండా వారు గ్రామంలో ఏఏ రైతు దగ్గర ప్రత్తి కొనుగోలు చేసారో వారికి ప్రస్తుతం రిమోట్‌తో సెట్ చేసిన తూకానికి సరిపడ ధర చెల్లించాలని రైతులు దళారులపై ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో ఆ దళారులు చేసేదేమి లేక చేసిన తప్పుకు పశ్చాత్తాపపడి తమ దగ్గర కొనుగోలు చేసిన రైతులకు క్వింటాల్‌కు 15 నుంచి 20 కిలోల తూకం ధర కట్టించేందుకు ఒప్పుకోవడంతో రైతులు శాంతించి వదిలివేసారు. దీంతో బతుకుజీవుడా అంటూ ఆ దళారులు పలాయనం చిత్తగించారు.

సుమారు మూడు గంటల పాటు గ్రామంలో చోటు చేసుకున్న ఉద్రిక్తతకు తెరపడడంతో గ్రామస్తులు ఊపిరికి పీల్చుకున్నారు.

బీఆర్ఎస్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

- ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలిశర్మ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను విస్మరించిందని, బీఆర్ఎస్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని కరీంనగర్ సభలో చెప్పినమాట నిలబెట్టుకొని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో యువత తమ కలలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణాలో బాగుపడ్డది అంటే అది కేసిఆర్ వారి కుటుంబం మాత్రమేనని విమర్శించారు. తెలంగాణకు చెదలు పట్టినట్టుపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం కేసిఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నియంత పాలనలో ఉంది ప్రమాదపుటంచుల్లో ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయి. అధికారం కోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తారన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యం.

తెలంగాణఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారం టీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామని స్పష్టం చేశారు.

మోడీ 2014 లో ఏవిధంగా వచ్చిండు రూ.15 లక్షలు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, నల్ల ధనం రూపు మాపుతానని హామీలిచ్చారని ఉద్యోగాలు కల్పించిండా ? 15 లక్షలు ఇచ్చిండా ? 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిండా ? కేవలం ప్రచారా ఆర్భాటం తప్ప ఏమి లేదు ప్రచారంతో పబ్బం గడుపుతున్నాడన్నారు. ప్రజలందరు ప్రేమతో, ఐక్యమత్యంతో ఉండాలని రాహుల్ గాంధీ భారత జోడోయాత్ర చేస్తే కుల మతాలను, విద్వేషాలను, హింసను రెచ్చగొట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోంది బిజేపి అని, తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ గాలి వీస్తోంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు యావత్తు కోరుకుంటుంది కాంగ్రెస్ అధికారం లోకి తీసుకుని రావాలని రాహుల్ గాంధీ కాంగ్రెస్ యాత్రను జయప్రదం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి, వరంగల్ వెస్ట్ ఇంఛార్జి సంజయ్ జాగిర్దార్, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, డాక్టర్ పులి అనిల్ కుమార, బంక సరళయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్


నవతెలంగాణ-శాయంపేట



నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకో కుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి మేము న్నామని భరోసానిస్తూ పరకాల రూరల్ సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో బార్డర్‌సెక్యూరిటీ పోలీసులతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మండలంలోని పెద్దకోడపాక, పత్తిపాక, శాయంపేట గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా సోమవారం సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ ఆధ్వర్యం లో ఆర్మీ బలగాలతో ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని కలిగిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

పనిచేసే వారికే పదవులు కట్టబెట్టాలి

నవతెలంగాణ-శాయంపేట



ప్రతినిత్యం నియోజక వర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సోమవారం మండలంలోని ప్రగతి సింగారంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎల మంచి జయపాల్ రెడ్డి, దూలం నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి, జైపాల్ రెడ్డి, రమేష్, ఇంద్రయ్య, సమ్మయ్య, రాజయ్య, సమిరెడ్డి పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబు అధిక మెజార్టీతో గెలవాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మరోసారి మంథని ఎమ్మెల్యేగా అత్య ధిక మెజార్టీతో గెలవాలని కాంగ్రెస్ నాయకులు ఆకాం క్షించారు. మండలంలోని ఎడ్ల పల్లి, రుద్రారం గ్రామాల్లో సోమవారం ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, సర్పంచ్ జనగామ స్వరూపబాపు కలిసి లక్ష్మీదేవి, హనుమాన్ ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడీ శ్రీనివాసు, ఎక్స్ జెడ్పీటీసీ కొండ రాజమ్మ,గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్పుల రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రశాంత్, అక్కినవెన మంతయ్య, లావుయ్యా రవీందర్, తోగరి శంకర్,పంతకని బాపు,మంథని సంపత్, రుద్రవెన మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు సోమవారం బీఆర్ ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతంరెడ్డి ఆధ్వర్యం లో పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. మాట్ల సుమన్, కొంపెల్లి నరేష్, కడారి కిరణ్, రాపల అనిల్, రాగల నితిన్, దండెబోయిన రవి, తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసిం హారరావు, ఉప సర్పంచ్ ఆకుల తిరుపతి, మండల ఉపాధ్యక్షులు కేశెట్టి ప్రకాష్, గ్రామశాఖ అధ్యక్షుడు గంపల వేణు, వార్డు సభ్యులు కొంపెల్లి శంకర్,నాయకులు గాజర్ల చింటూ, మాట్ల ప్రేమ్, సోషల్ మీడియా కన్వినర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ లోకి చేరికల పర్వం

నవతెలంగాణ-టేకుమట్ల

బీఆర్ఎస్ పార్టీ నుండి సోమవారం భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ భూపాలపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయని మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో వెలిశాల సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామిరావు, చిట్యాల ఉమ్మడి మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు కమురుద్దీన్, టేకుమట్ల గ్రామ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు వంగ నరేష్, మండల నాయకులు బండి శ్రీను, జంగపల్లి ఓదెలు, గంధం సురేష్, ఎండి షబ్బీర్ చేరినట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి నూత నంగా చేరిన వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భూ పాలపల్లి నియోజకవర్గంలో గండ్రసత్తన్నను అధిక మెజార్టీతో గెలి పించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ (ఐతు), యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండా శ్రీకాంత్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్, వెలిశాల గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి, మండల నాయకులు నారాయణరావు, సారయ్య, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం రాపల్లికోట గ్రామానికీ చెందిన బీజేపీ యూత్ ప్రెసిడెంట్ బట్టి తిరుపతి యాదవ్ తో పాటు బీఆర్ఎస్‌కు చెందిన 10మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఊపందుకుంటున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- కాటారం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉపందు కుంది. కాటారం మండలం దామరకుంట గ్రామంలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే చేసే ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్పంచ్ బాసాని రఘువీర్ పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అన్నారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరో పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. మండల ప్రధాన కార్య దర్శి చీమల రాజు, ఉప సర్పంచ్ ఆకుల చంద్రశేఖర్, ఎన్ఎ స్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివసాయికృష్ణ, ఎనగంటి తిరుపతి, బాపు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ లచ్చయ్య యాదవ్, గోనె హిమాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం :

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని డీసీసీ కార్యదర్శి తుడి భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మడిపల్లి సమ్మయ్య అన్నారు. సోమవారం ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలం బోర్లగూడెంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజ లకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. మండల అధ్యక్షులు పక్కల సడవలి, మహిళ మండల అధ్యక్షురాలు జాడి కీర్తి బాయి, జాడి రాజయ్య, జాటోత్ రాజునాయక్,నజీర్, నవరాంనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవపూర్ :

మహాదేవపూర్ మండలం సూరారం కాలేశ్వరం, ఎడపల్లి, మహదేవపూర్, బెగులూరు గ్రామాలలో సోమ వారం ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ అధ్యక్షులు ఖడ్గం అశోక్, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ అరుణ, ఎంపీటీసీలు సుధాకర్, మడక తిరుమల ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట :

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సోమవారం పార్టీ క్యాడర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో, చల్వాయి, పస్ర, సోమలగడ్డ, దుంపెల్లిగూడెం, కోటగడ్డ, గాంధీనగర్, ముత్తపూర్, మరియు కర్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటిటి ప్రచారం జోరుగా చేశారు. హస్తం గుర్తుకు ఓటేసి సీతక్కను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నాయకులు తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గుండె బోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, గోపిదాసు ఏడుకొం డలు, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా యూత్









ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సూరినేని సుధాకర్, కణతల నాగేందర్ రావు, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, పులుగుజ్జు వెంకన్న, పన్నాల ఎల్లారెడ్డి, దేపాక కష్ణ, బద్దం లింగారెడ్డి, భూక్యా సుక్యా, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం

2023 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర వెంకట రమణ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గాంధీనగర్. సీతారాంపురం గ్రామాలలో ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. అనంతరం గడప గడప కు తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, మేనిఫెస్టోను ప్రజలకు వివ రించారు. భూపాలపల్లి వ్యవసాయ మా ర్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి మార గాని సరస్వతీ శ్రీనివాస్, నాయకులు రత్నం రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టేకుమట్ల :

స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమ ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల నిధులను తీసుకొచ్చి మండలం లోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిండు మళ్లీ ఆదరించండని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని రామకృష్ణా పూర్-వి గ్రామంలో సోమవారం ఇం టింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ అసెంబ్లీకి పంపాలన్నారు. మండల అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకు నూరు తిరుపతి, సర్పంచ్ అడగాని లతా రామారావు, ఎంపీటీసీలు సంగి రవి, సారయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్చ లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.







మహాదేవపూర్ :

మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ కే సీఆర్ మ్యానిఫెస్టో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రాహ్మణ పల్లి రోడ్డు ఫకీర్ వాడ నుండి ఇంటింటికీ భారస మ్యానిఫెస్టోను వివరించారు. గ్రామ బొడ్రాయి వద్ద సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ శ్రీపతి బాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, పార్టీ యూత్ మండల అధ్యక్షులు అలీం ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ కూరతోట రాకేష్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి కేదారి గీత, మండల మహిళా అధ్యక్షులు ఒడేటి స్వప్న, మండల సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, అన్కారి ప్రకాష్, కారెంగుల బాపురావు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్లు పోత వెంకటస్వామి, గుడాల కష్ణమూర్తి,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టమధునుగెలిపించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

ప్రజా మేనిఫెస్టోను ఆదరించి మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును గెలిపించాలని మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ అన్నారు. సోమవారం యామన్ పల్లి గ్రామంలో ఇంటింటా ప్రజా మేనిఫెస్టోను వివరించారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా పేదింటి బిడ్డలకు పెండ్లిళ్లు చేస్తున్నారని, విద్యా ర్థులకు హైదరాబాదులో హాస్టల్ వసతి కల్పి స్తా రని వివరించారు. మండల మహిళా అధ్యక్షు రాలు లింగమల్ల రమాదేవి, సర్పంచ్, బక్కయ్య, మండల ప్రచార కమిటీ కన్వీనర్ పక్కల రాజ బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ లింగమల్ల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అట్టెం చంద్రయ్య, వార్డు మెంబర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు గెలుపే లక్ష్యంగా..

ప్రజా నాయకుడు పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి మహిళ పనిచేయాలని బీఆర్ ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమా దేవి అన్నారు. సోమవారం మాదారంలో గ్రామ మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ కవి తను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధారపు స్వామి, జిల్లా నాయకుడు బొబ్బిలి వెంక్కన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్‌బాబు, ఎస్సీసెల్ అధ్యక్షులు పంతకాని లక్ష్మయ్య, గ్రామ రైతు అధ్య క్షులు పోలం సమ్మయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | అక్టోబర్ 31, 2023

టీజేఎస్‌కు ఆకుల సతీష్ రాజీనామా...

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ జన సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జనగామకు చెందిన ఆకుల సతీష్ రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడడు కోదండరామ్‌కు సోమవారం మెయిల్ ద్వారా అందజేసినట్లు సతీష్ తెలిపారు. కుటుంబ, వ్యాపార వ్యవహారాలలో బిజీగా ఉండడం వల్ల పార్టీకి సేవలు అందించడం లేదన్నారు. అందువల్లనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు ఆకుల రజిని కూడా క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



బీఆర్ఎస్‌లో చేరిన మాజీ జెడ్పిటిసి కిష్టయ్య, ఇతర పార్టీ నాయకులు

ఆహ్వానించిన - కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని గుమ్మడి వెల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి గోసంగి కిష్టయ్య, ఇతర పార్టీ నాయకులు 40 మంది బి.అర్.ఎస్ పార్టీలో సోమవారం చేరడం జరిగింది. జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి, సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్‌నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో వారి నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటుగా దండిగా అయిలయ్య, కొండేటి యాదగిరి, మేడుదుల మధు, మెట్టు భాస్కర్, సంబోజు లక్ష్మి నారాయణ, శంబోజు సత్యనారాయణ, దండిగా పర్వతాలు, బిట్ల వెంకటేష్, పుట్ట బాలరాజు, సంబొజు రాజు, బైరిపక భాష, కంచం శ్రీనివాస్, సంగి వెంకటేష్, సాంగి కుమార్ తదితరులు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, గుర్రం బాలరాజు ,గ్రామ శాఖ అధ్యక్షులు దండిగా సత్యనారాయణ, దండిగా మహేష్, కుకట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష : రాంబాబు

నవతెలంగాణ-రఘునాథపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ కు శ్రీరామరక్ష అని మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని స్టేషన్ఘన్పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి విజయం కోసం గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నమని జనగామ జిల్లా రైతు సమితి సభ్యులు మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కడియం శ్రీహరికి ఓటేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధిని కాంగ్రెస్ బిజెపి జీర్ణించుకోలేకపోతున్నాయని నియోజ కవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.

బీఆర్ఎస్ టు కాంగ్రెస్... కాంగ్రెస్ టు బీఆర్ఎస్

రెండు గంటల్లోపే రెండు పార్టీల్లోకి చేరిక

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గంలో ఎవరెప్పుడు పార్టీ మారతారో.. తెలియని అయోమయంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. సోమవారం మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, భారత రాష్ట్ర సమితి పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి నాగరబోయిన శ్రీరాములు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పర్యవేక్షకురాలు చారులత, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి సింగపురం



ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ తిరిగి రెండు గంటల వ్యవధిలోనే బీఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈతీరు చూస్తుంటే ఇరు పార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. అస్సలు అర్థం కాలేని పరిస్థితిలో ఉన్నామని బాహటంగానే చర్చించుకుంటున్నారు. ఇది ఇవ్వాళ జరిగింది కాదు.. ఇటీవల రోజుల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలా పార్టీలు..మారి.. మరలా అదే పార్టీలోకి వెళ్ళడం గమనార్హం.

ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ



ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు- 2023,లో ఎన్నికల విధులకు కేటాయించిన పిఒ, ఏపిఒ, సిబ్బందికి శిక్షణ తరగతులు జనగామ పట్టణం ఏబీవీ డిగ్రీ కాలేజ్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఒ, ఏపిఒ, ఓపిఓలు సమన్వయంతో కలిసి ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. అన్ని విషయాలపై అవగాహన కల్పించడం కోసం మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలింగ్ రోజు పోలిం గ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని తెలిపారు. ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద నుండి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డు తో 12 రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. జనగామ రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ, ఎన్నికల నోడల్ అధికారులు అనిల్ కుమార్, కె. రాము, వినోద్ కుమార్, చౌడేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, తహసీల్దార్లు ఎం.మహిపాల్ రెడ్డి, నాగదివ్య, శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ కోసం వచ్చిన పిఓలు, ఏపీవోలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి : కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని బస్సు రెడ్డి పల్లి, కేసిరెడ్డిపల్లి, బోనకులూరు, లక్ష్మాపురం, కోడవటూరు గ్రామంలో సిద్ధులగుట్టపై సిద్దేశ్వర రామలింగేశ్వర స్వామిని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి సోమవారం సందర్శించారు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. తాను రైతు బిడ్డను అని, కనుక జనగామ గడ్డకు గోదావరి నీళ్ల తీసుకువచ్చానన్నారు. గతంలో తనకు సీఎం కేసీఆర్ మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపించినా నిరాకరించినట్టు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే అసమర్ధతతో తపస్పల్లి రిజర్వాయర్ నీటిని తీసుకెళ్లేందుకు వీలు కల్పించి అసమర్థ ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తామన్నారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన సీఎం ఏమీ చేయలేదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా అమలు చేశాడా అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పటికీ కనబడుతుందని అన్నారు. వారి వెంట నాయకులు నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్ రెడ్డి, జంగిడి విద్యనాథ్, కంచ రాములు, హరిబాబు, దాచేపల్లి రాజయ్య, గోలి బుచ్చిరాజు , దిడ్డిగ రమేష్, బొమ్మెన రాజయ్య, మోహన్ రెడ్డి, అట్ల నర్సిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నారు.

గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు : కేజీకేఎస్

నవతెలంగాణ-జఫర్‌గడ్



కల్లుగీత కార్మికుల హక్కుల కోసం గీత కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య. సోమవారం మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా దగ్గర కేజీ కేస్ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం రాజు అధ్యక్షతనలి సమావేశం జరిగింది. సంఘం 66వ వార్షికోత్సవాలు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత ఆర్ట్స్ ఎగిజీ బిషన్‌ను వచ్చే నెల 19 న నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో గద్దెలు కట్టి జండా ఆవిష్కరణ చేయాలని కోరారు. పోరాటాల ద్వారా ఎక్స్‌గ్రేషియో పెంపు, వృత్తి పించన్, సభ్యత్వం, గుర్తింపు కార్డులు, వృత్తి పన్ను రద్దు, నీరా పాలసి తదితర డిమాండ్లు సాదించుకున్నామన్నారు. వృత్తి అధునీకరణ, చెట్ల పెంపడానికి భూమి, సంక్షే మానికి బడ్జెట్ లాంటివి సాధించుకోవాల్సి ఉందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో నీరాతాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయిని యాదగిరి, మెరుగు నర్సింగం , గ్రామ టిసిఎస్ ఉపాధ్యక్షులు బైరి నాగ రాజు, పట్టపురి కృష్ణ, దుద్దుల కొమురెల్లి, కర్ణాటక కుమార్ పొట్టకూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

తాసిల్దార్ ఏ ఆంజనేయులు

నవతెలంగాణ-జఫర్ గడ్

ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని రైతుల అమ్ముకోవాలని తాసిల్దార్ ఏ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని తిమ్మంపేట, తీగరం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ ఆంజనేయులు ప్రారంభించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధర వస్తుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో వరి మద్దతు ధర ఏ గ్రేట్ 2203, బి గ్రేడ్ 2183 మద్దతు ధర లభిస్తుంది తెలియజేశారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సురేందర్, ఆర్ ఐ అనిల్ బాబు, సిసి కుమారస్వామి, వివో సభ్యులు పద్మ, వనిత ,రాణి, కావ్య, నిర్మల, కొమురమ్మ ,అరుణ, వెంకటమ్మ, రాజమ్మ రజిత, రేణుక, బుజ్జమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో నే సాద్యమౌతుందని సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోగడప గడుపకు 6 గ్యారెంటీ పథకాలను వివరించారు. సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజారవీందర్ రెడ్డి, ఆంజనేయులు, రాజశేఖర్, నర్సింహులు, రవి, అఫ్జల్, సత్యనారాయణ, సాయి, మహేష్, స్వామి పాల్గొన్నారు.

నెల్లుట్ల గ్రామంలో గడప గడుపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు వివరించారు. సింగపురం ఇందిరను గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్,క్లస్టర్ ఇంచార్జ్ దామెర నాగరాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ సీనియర్ నాయకులు రామలింగం,నర్సింగ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | అక్టోబర్ 31, 2023

తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామీణ క్రీడలతో పాటు క్రికెట్ వంటి అంతర్జాతీయ క్రీడల అభివద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ వచ్చాకే క్రీడలకు సైతం మంచి గుర్తింపు గౌరవం దక్కాయని మన క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన చెప్పారు. తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మంత్రి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొబ్బరికాయ కొట్టి, క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. అలాగే బ్యాట్ పట్టి బంతులను బాది, క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యా నికి మాత్రమే కాక కెరీర్ గా ఎంచుకున్న వాళ్లకి అద్భుతమైన భవిష్యత్తును కలిగిస్తున్నాయని అన్నారు. ఇందుకు ఉదాహరణగా క్రికెట్ క్రీడలు, క్రీడాకారులను తీసుకోవాలని మంత్రి చెప్పారు. క్రికెట్ క్రీడా అంతర్జాతీయంగా క్రేజీని సంపాదించుకుందని ఈ క్రీడలో రాణించిన వారికి ఆర్థికంగా పేరు ప్రఖ్యాతలు కూడా లభిస్తున్నాయని మంత్రి అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి మంచి అవకాశాలు కలిగిస్తాయని ఇలా ఈ క్రీడల్లో ఆడుతున్న వాళ్ల భవిష్యత్తులో జాతీయస్థాయిలో గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ పల్లె దేవమ్మ క్రీడా నిర్వాహకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి

- న్యాయసేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. సోమవారం రాత్రి స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో మండల న్యాయ సేవా సంస్థ తొర్రూర్ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ సేవల ద్వారా (న్యాయ చైతన్య రథం) నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ మండల న్యాయ సేవా సంస్థ తొర్రూర్ శ్రీమతి సరిత మట్ట ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. న్యాయ సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాల్యవివాహాలు వచ్చే ఇబ్బందులను, పరిణామాలను వివరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. పోక్సో చట్టం గురించి, మైనర్లు వాహనాలు నడపకూడదని నడిపితే నేరమని వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం అశోక్, సీనియర్ న్యాయవాది వల్లపు మహేష్, తొర్రూర్ ఎస్సై జగదీష్, న్యాయవాదులు ఘణపురం రామకష్ణ , కపావతి, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటర్లు ఎవరికీ భయపడవద్దు : డిఎస్పీ

నవతెలంగాణ-తొర్రూరు



ఓటర్లు ఎవరికి భయపడవద్దని, పోలీసు శాఖ ప్రజలకు అండగా ఉంటుందని తొరూరు డిఎస్పి వెంకటేశ్వర బాబు ప్రజలకు భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు పట్టణంలో నిర్వహించిన ఫాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో ఓటర్లందరూ నిర్భయంగా పోలింగ్ స్టేషన్కు వెళ్లి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే మున్సిపల్ పరిధిలో ఫాగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యేనాటికి అన్ని గ్రామాలలో ఫాగు మార్చ్‌ను పూర్తి చేసేందుకు ప్రణాళిక తయారు చేశామన్నారు. ఎన్నికల కమిషన్, ఎన్నికల అధికారుల సూచనల మేరకు చెక్ పోస్టుల ఏర్పాటు చేశామని, అవసరమైన మేరకు ఫోర్సును నియమించినట్లు ఆయన తెలిపారు.

విస్తతంగా వాహనాల తనిఖీలు...

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి విస్తతంగా వాహన తనిఖీలు చేపట్టినట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు తెలిపారు. ఇప్పటివరకు వివిధ చెక్పోస్టుల ద్వారా 41లక్షల 14 వేల ఐదువందల రూపాయల విలువ గల గంజాయి, మద్యం, నగదు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆధారాలు లేని నగదు మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిగా ఉంటుందని ప్రజలు రూ.50 వేలకంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లేవారు బంగారం ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు సరైన ఆధారాలను చూపాలని లేకపోతే వాటిని సీజ్ చేస్తామని డిఎస్పి వెంకటేశ్వర బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ వై సత్యనారాయణ, ఎస్సైలు కే జగదీష్, రాంజీ నాయక్, అరుణ, ప్యారా మిలిటరీ, పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ స్కాముల పాలన కావాలా.. బీఆర్ఎస్ స్కీముల పాలన కావాలా

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ స్కాముల పాలన కావాలా... బీఆర్ఎస్ స్కీముల పాలన కావాలా ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం రాత్రి స్థానిక ఎల్వైఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ఇచ్చిన హామీలే గాక ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఏకైక నాయకుడని, 60ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అరిగొస పడ్డా మని, రైతులు, మహిళల గోస తీర్చింది కేసీఆర్ అని, కాళేశ్వరం ద్వారా రైతులకు సాగు నీరు అందించి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసింది. కరెంటు 3 గంటలు కావాలా...? 24 గంటలు కావాలా..? ప్రజలు తేల్చుకోవాలని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రైతు బంధు, రైతు బీమా ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీ లను చేసామన్నారు. డబ్బులు ఉన్నాయని రాజకీయాలు చేసే వాళ్ళను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఒక్కొక్కరు ఒక్కొక్క కెసిఆర్, ఒక్కొక్కరు ఒక దయాకర్‌రావు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కర్ణాటక, ఛత్తీస్ ఘడ్ లో అమలు చేయని హామీలు ఇక్కడ తెలంగాణలో ఎలా చేస్తారో నిలదీయాలని, డబ్బులు ఉన్నాయని, ఓట్లు కొనుక్కోవచ్చు అనుకుని వచ్చే వాళ్ళకు బుద్ధి చెప్పాలని,మన కష్టసుఖాల్లో మన వెంట ఉన్న దయన్న ను కాపాడుకోవాలని, కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు మించిన మెజారిటీ ని ఇవ్వాలని, ఆ ముగ్గురి తరహాలో పాలకుర్తి నియోజకవర్గాన్ని దయన్న అభివద్ధి చేశారన్నారు.

నియోజకవర్గం అభివృద్ధి కోసమే టీడీపీ నుండి బిఆర్ఎస్‌లో చేరారని, టిడిపి లో వుండగానే సీఎం మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినా తీసుకోలేదని ఇవ్వాళ అందరి దృష్టి పాలకుర్తి మీద ఉందని అన్నారు. వేల కోట్ల ఆస్తులు ఉన్న ఝాన్సీ రెడ్డి, ఆమె కోడలు పోటీ చేస్తున్నారని అంటున్నారు.ఇవ్వాళ వేల కోట్లు పెట్టవచ్చు...కానీ, ఇన్నేళ్ల కష్టంలో మనతో వాళ్ళు ఉన్నారా? వాళ్లకు పరిపాలన అనుభవం ఉందా? కనీసం పౌరసత్వం లేని వాళ్ళు ఇక్కడ ఏ విధంగా పోటీ చేస్తారు? అందుకే ఎక్కడో మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన వాళ్ళ కోడలిని తీసుకువచ్చారని, ఇల్లు అలకగానే పండుగ కాదని, ఇలా డబ్బులు ఉన్నాయని రాజకీయాలకు వచ్చే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలని, డబ్బులు తీసుకుని టిక్కెట్లు పంచే పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఒక దొంగ,బెయిలు మీద బయట తిరుగుతున్న దొంగ రేవంత్ రెడ్డి అని విమర్శించారు.

ఇలాంటి వాళ్ళ నాయకత్వంలో ఉండే వాళ్లకు మనం ఓటు వేద్దామా? ప్రజలు ఆలోచించాలని మంత్రి సత్యవతి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షుడు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది ఇందిరమ్మ రాజ్యమే : ఎమ్మెల్యే ధనసరి సీతక్క



నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఇందిరమ్మ రాజ్యమేనని ములుగు ఎమ్మెల్యే, జాతీయ మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దనసరి సీతక్క అన్నారు.సోమవారం మండలంలో పర్యటించిన సీతక్క ముందుగా గుంజేడు ముసలమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఆరోగ్యారంటీల పథకాల గురించి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యలనే తన సమస్యలుగా నిత్యం పోరాటం చేస్తూ ప్రజల కష్టాలను తీర్చాలని ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానన్నారు. నిత్యం ప్రజల కష్టాల్లో అండగా నిలబడి కరోనాకాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందజేస్తూ ములుగు నియోజకవర్గ సమస్యలపై పోరాడుతూనే ఉన్నానన్నారు. ప్రతిక్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ శ్రమిస్తున్నానన్నారు. అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందినా కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలు ఆడుతూ మోసం చేయడానికి వస్తున్నారన్నారు.

పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గహ లక్ష్మీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి దోచుకుతింటున్నారని ఆరోపించారు.ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యఅర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ, పంట రుణాలు,ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్,9 రకాల నిత్యవసర సరుకులు ఇలా అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరువయ్యాయన్నారు.రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని మన సమస్యలు తీరే రోజు దగ్గరలోనే ఉందని కార్యకర్తలకు ప్రజలకు భరోసా కల్పించారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుండి, వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్,ఎంపీపీ బానోతు విజయ, జడ్పిటిసి పులుసం పుష్పలత,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కందిమల్ల మధుసూదన్ రెడ్డి, వీరనేని వెంకటేశ్వర్లు,కర్ర జనార్దన్ రెడ్డి,కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్,సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంగారం గడ్డ సీతక్క అడ్డా

గంగారం : పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క గంగారం మండలంలోని తిరుమలగండి గ్రామంలో 40 కుటుంబాలు, కష్ణనగర్ నుండి యువకులు 40 మంది, మడగూడెం గ్రామం నుండి 80 కుటుంబాలు ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరుపున కతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గంగారం మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం అక్టోబర్ 31, 2023

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా కత్తెరపల్లి భాస్కర్

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధిగా కత్తెర పల్లి భాస్కర్‌ను ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటూ, పార్టీ ఆదేశించిన ప్రతి పనినీ నీతి, నిజాయితీ, నిబద్ధతతో పూర్తి చేయాలని ఆశిస్తూ, ప్రతి పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సీతక్కకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు, జిల్లా నాయకులకు కత్తెర పల్లి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ సిబ్బందికి పక్కాగా శిక్షణ అందించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు సక్రమంగా వారికి పూర్తి అవగాహన ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై సెక్టోరల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లకు పీపీటీ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులకు ఈవీఎం యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఈవీఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, నోడల్ అధికారులు తాసిల్దార్లు, సెక్టోరల్ అధికారులు ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి-విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. తద్వారా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ ఉంటుందన్నారు.

మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శన

నవతెలంగాణ - ములుగు



రాష్ట్ర శాసన సభ ఎన్నికలను నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్ర మే విడుదల చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా పూర్తి సహకారం అవసరమని అన్నారు. నియోజకవర్గం పరిధిలో మొత్తం నాలుగు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని ములుగు మండలం మహ్మద్ గౌస్పల్లి, దేవనగర్, వెల్తుర్లపల్లి, ఏటూరు నాగారంలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేశామని అన్నారు. మద్యం, డబ్బు, ఇతర వస్తువుల అక్రమ తరలింపులు జరుగకుండా ఎల్ఎస్ఈడీ ద్వారా 24 గంటలు పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండీ రఫిక్, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ఎంసిఎంసి విభాగం సిబ్బంది ఎస్ సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్ ఎస్ భవిత, సీనియర్ అసిస్టెంట్స్ సురేష్, శ్రీనివాస్ ఎండీ ఫిరోజ్ పాషాఏపీఓ బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం బాధితురాలి ధర్నా

నవతెలంగాణ - ములుగు

నాలుగేండ్లుగా ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ప్రియుడి ఇంటి ముందు బాధితురాలు బైఠాయించి ధర్నా చేపట్టిన సంఘటన ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఎక్కెల గ్రామానికి చెందిన యువతి ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తోంది. అదే శాఖలో బీట్ అధికారిగా పని చేస్తున్న శ్రీధర్ యువతితో నాలుగేళ్లు ప్రేమిస్తున్నానని నమ్మించాడు. పెళ్లి మాట వచ్చేవరకు మొహం చాటేయడంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. అయినా శ్రీధర్ పెళ్లికి నిరాకరించడంతో సోమవారం ములుగులోని శ్రీధర్ ఇంటి ముందు తల్లిదండ్రులు, బంధువులతో కలిసి తనకు న్యాయం చేయాలని బైఠాయించింది. ప్రేమించిన శ్రీధర్ తనను పెళ్లి చేసుకోకుంటే బలవన్మరణానికి పాల్పడుతానని యువతి పేర్కొంది. కాగా, ప్రేమికులు ఇద్దరు అటవీ శాఖలో పనిచేస్తుండడంతో ఈ సంఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది.

మండలంలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న నాయకులు

నవతెలంగాణ- తాడ్వాయి



ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయి మండలంలో బంధాల గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఆగబోయిన రామయ్య 60 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల తిరుపతి అధ్యక్షతన, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారిని సీనియర్ నాయకులు, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రభుత్వం రాగానే ఆరు సంక్షేమ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, కొత్తదనం కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చి సోనియమ్మకు బహుమతిగా తెలంగాణ రాష్ట్రాన్ని అందిద్దామని అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్స సునీల్ దొర, జిల్లా నాయకులు అర్రెం లచ్చు పటేల్, సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మంకిడి ప్రశాంత్, గంట సాయి రెడ్డి, చింత రమేష్, తిప్పని సాయి ప్రకాష్, నాయకులు పాల్గొన్నారు.

రమణ, వెంకన్నకు సేవారత్న నేషనల్ అవార్డు

నవతెలంగాణ-గణపురం

సేవారత్న నేషనల్ అవార్డు-2023కు గాను గాంధీనగర్ గ్రామానికి చెందిన కూతురు రమణ. మండల కేంద్రానికి చెందిన వైనాల వెంకటేశ్వర్లు అవార్డులు అందుకున్నారు. అక్టోబర్-29న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహితీ అకాడమీ 6వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మండలంలో వీరు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి వైద్య వృత్తిలో మంచి పేరు సంపాదించుకున్న రమణ వెంకన్నను గుర్తించి ఈ అవార్డులు అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బిసి అండ్ మైనార్టీల సాయిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహితీ అకాడమీ యేటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు స్వచ్ఛంద సంస్థలకు అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్ జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య, వంగ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి ఉపాధి హామీ పనులపై తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం 13వ విడత సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం నిర్వహించారు. సామాజిక తనిఖీ టీమ్ ఇన్‌చార్జి రాజేష్ హాజరై మాట్లాడారు. రేపటి నుండి గ్రామపంచాయతీ వారిగా గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై తనిఖీ నిర్వహిస్తామని అన్నారు. గ్రామంలో జాబ్ కార్డు కలిగిన కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి వారు వేతనం పొందుతున్న తీరును అడిగి తెలుసుకోవా లని, తనిఖీ బృందంకు ఫీల్డ్ అసిస్టెంట్లు సాంకేతిక సహాయకులు గ్రామంలో అందుబాటులో ఉండి చేపట్టిన పనులను చూపించాలని అన్నారు. అనంతరం ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ తనిఖీ బృందం రేపటినుండి గ్రామంలో పర్యటించనున్నందున గ్రామపంచాయతీ కార్యాలయంలో తనిఖీ బృందంకు బస చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సామాజిక తనిఖీ విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సమస్త గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ తనిఖీ బృందం సభ్యులు, వీఓఏలు పాల్గొన్నారు .

ఉచిత వైద్యారోగ్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపల్లికోటలో సోమవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నిర్మూలన, సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అంబటిపల్లి పీహెచ్‌సీ వైద్యులు డ్డాక్టర్ జగదీశ్, పర్యవేక్షకులు ఎండీ మాషుక్ అలీ, సత్యనారాయణ, ఎఎన్ఎంలు దుర్గ, శైలజ, ఆశాలు సారక్క, శ్రీదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గాలి విస్తోంది..అధికారంలోకి రాబోతోంది

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి విస్తోందని, త్వరలోనే అధికారంలోకి రాబోతోందని శ్రీపాద ట్రస్టు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని కొయ్యూర్, ఎడ్లపల్లి,వళ్లెంకుంట గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్యతో కలిసి విస్తృతంగా పర్యటించి మాట్లాడారు. యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలైన మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం చేయూత తక్షణమే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఎడ్లపల్లిలో 30 మంది, వళ్లెంకుంటలో 20మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి శ్రీనుబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లారం, రావులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీ కార్డులు ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనగామ స్వరూపబాపు, ఎంపీటీసీ అవిర్నేని ప్రకాశ్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి,కాంగ్రెస్ మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ జంగిడి సమ్మయ్య, లింగన్నపేట శ్రీదర్, రాజు నాయక్, రాజేశ్వర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం

నవతెలంగాణ-టేకుమట్ల

దేశంలో, రాష్ట్రంలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల భాగంగా ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా హామీలన్నీ తుంగలో తొక్కడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు, బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, బిజెపికే పట్టం కడతారని, రాష్ట్ర అభివద్ధి బిజెపితోనే సాధ్యమని భూపాల పల్లి గడ్డమీద బిజెపి జెండా ఎగరవేస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి నరహరి చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు బండారి సమ్మయ్య, బిజెపి మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోనిసూరారాం గ్రామంలో సోమవారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించారు. నాగిల్ల మనోజ్ అను వ్యక్తి కిరాణా షాప్ లో తనిఖీ చేస్తుండగా అతని ఇంటి ముందు అనుమానాస్పదంగా ఆగి ఉన్న కారులో తనిఖీ చేశారు. 15 ఫుల్ బాటిల్స్, 02 ఆఫ్ బాటిల్స్, 26 క్వార్టర్ బాటిల్స్, 17 బీర్స్ లభ్యం కాగా స్వాధీనం చేసుకున్నారు. మద్యం మొత్తం విలువ 20,999 రూపాయలు ఉంటుందని, కార్ విలువ మూడు లక్షలు మొత్తం 3,20,999 రూపాయలు ఉంటుందన్నారు. వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు ఉపేందర్, శంకరయ్య మరియు కానిస్టేబుళ్లు శ్రీధర్, నాగేంద్రప్రసాద్, అరుణ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

ఆదివాసి విద్యార్థికి వైద్యం అందిస్తున్న వైద్యులు

నవతెలంగాణ కథనానికి స్పందన , కదిలి వచ్చిన వైద్య బృందం

నవతెలంగాణ -తాడ్వాయి



సంవత్సరం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న బంధాల ఏజెన్సీలోని ఆగపైన సంధ్య అనే విద్యార్థినికి వైద్యం ప్రారంభించిన వైద్యులు. వింత వ్యాధితో బాధపడుతున్న ఆదివాసి విద్యార్థిని.. ప్రభుత్వం వైద్యం అందించి ఆదుకోవాలని వేడుకోలు అనే శీర్షిక నవతెలంగాణలో నిన్న ఆదివారం ప్రచురితమైన విషయం విధితమే. దీనికి ములుగు జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య ఆదేశాల మేరకు కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ తన వైద్య సిబ్బందితో బంధాల గ్రామం చేరుకొని సంధ్య అనే విద్యార్థినికి రక్త నమోనాలు సేకరించి ములుగు టీ- డయాగ్నిక్ సెంటర్ కు పంపించారు. రోగనిర్ధారణ అనంతరం సరైన వైద్యం అందించి ఆదివాసి బాలిక ఆరోగ్యాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఆదివాసి గిరిజన బాలిక సంధ్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నవ తెలంగాణ దినపత్రికకు, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఇదే సమస్యతో బాధపడుతున్న మరొక పేషంట్ నాలి సాంబలక్ష్మి అనే మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి టి హబ్ కు పంపించారు. వైద్యాధికారి వెంట ఫార్మసిస్ట్ మోకాళ్ళ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు, ఏఎన్ఎం అనురాధ, ఆశ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారించాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలన జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి వేణుగోపాల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడి) డీఎస్ వెంకన్నతో కలసి ప్రజావాణి కార్య క్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. తమ శాఖ కు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 13 దరఖాస్తులు రాగా, అందులో 3 రెవెన్యూ శాఖకు, 10 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో వివిధ శాఖ లకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫార సు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి అప్పయ్య, ఇరిగేషన్ డీఈ అప్పలనాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, పశు సంవర్ధకశాఖ అధికారి విజయ భాస్కర్, డీఐఈఓ వెంక టేశ్వర్లు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ రాములు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అరవింద్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

నరసయ్య మృతి బాధాకరం : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పస్రా గ్రామపంచాయతీ పరిధి మొద్దుల గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నాలి నరసయ్య చనిపోవడం బాధాకరం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు అన్నారు. సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ఆదేశానుసారం జిల్లా పార్టీ నుండి వచ్చిన రూ.5000 మండల అధ్యక్షులు సురపునేని సాయికుమార్ అందజేశారు. జడ్పిటిసి తుమ్మల హరిబాబు రూ.2000, సీనియర్ నాయకులు గజ్జి ఎలేందర్ 50 కేజీల బియ్యం, మండల సమన్వయ సమితి సభ్యుడు తలసిల ప్రసాద్ 20 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో లకావత్ నరసిం హనాయక్, పథ్వీరాజ్ ఉట్ల గోవిందరావు పేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఎంపీటీసీ వి సరూప రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

మరో మారు గిరిజనులపై శ్రీధర్ బాబు కుట్ర

నవతెలంగాణ -మహాముత్తారం



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్ మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆయన నియోజకవర్గంలో గిరిజనుల అభివద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో నల్గొండ, మహబూబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, నిజామాబాద్, 5 ఐటిడిఏలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఇదే మంథిని నియోజకవర్గంలోని మహాదేవపూర్ కేంద్రంగా ఐటీడీఏను ప్రకటించకపోవడం కుట్ర అని ఆరోపించారు. 1976 నుండి 2002 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 ఐటిడీలు ఏర్పడ్డాయని కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహాదేవపూర్ కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేయాలని 30 సంవత్సరాల నుంచి ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. గిరిజనుల ఆవేదన అర్థం చేసుకునే పరిస్థితి స్థానిక నాయకునికి లేదని అన్నారు. ఈ ప్రాంతం నుండి నాలుగు సార్లు గెలిచిన పీవీ నరసింహారావు ముఖ్యమంత్రి,, ప్రధానమంత్రి అయ్యారని, మూడు సార్లు గెలిచిన శ్రీపాదరావు అసెంబ్లీ స్పీకర్ అయ్యారని, మూడుసార్లు గెలిచిన శ్రీధర్ బాబు మంత్రి అయ్యారని, మంథని ప్రాంతంలో వెనుకబాటు తనానికి రాజకీయ నాయకులే కారణమని దుయ్యబట్టారు. మంథని నియోజకవర్గంలో ఐటిడిఏ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి మేనిఫెస్టోలో చేర్చి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య, రాష్ట్ర కార్యదర్శి రామినేని సురేందర్,జిల్లా అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు : బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆరు కాదు అరవై గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధుకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరించారు.బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.పుట్ట మధూకర్ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి, ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కొయ్యూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పద బ్యాంకు లావాదేవీలపై కట్టుదిట్టమైన నిఘా..

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల పై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మైక్రో అబ్జర్వర్ల విధులు, బ్యాంకు ఖాతా లావాదేవిలపై నిఘా అంశం పై సంబంధిత బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో మైక్రో అబ్జర్వర్లుగా విధులు కేటాయింపునకు వివరాలు సమర్పించాలని, ఎన్నికల విధుల నుంచి ఎవరికి మినహాయింపు ఇవ్వడం కుదరదని, ఎలాంటి సెలవులు మంజూరు చేయడం వీలు కాదని కలెక్టర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బ్యాంకు లావాదేవీల పై సైతం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, బ్యాంకు ఖాతా నుంచి తరచుగా లావాదేవీలు జరిగితే వాటిని పరిశీలించాలని, ఒకేసారి పెద్ద మొత్తంలో వీడ్రా జరిగిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. బ్యాంకు లావాదేవీలలో అధిక సంఖ్యలో ఖాతాలకు ఒక ఖాతా నుంచి డబ్బు వెళ్లడం, ఒక ఖాతా నుంచి తరచుగా డబ్బు విత్ డ్రా చేయడం వంటి వాటిని నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థి నామినేషన్ వేసే సమయంలో ఎన్నికల ఖర్చులకోసం ప్రత్యేక ఖాతా తెరవాల్సి ఉంటుందని, ఎన్నికలకు అయ్యే ఖర్చులు ఆ ఖాతా నుంచి మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని సైతం బ్యాంకర్లు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎల్‌డిఎం తిరుపతి, బ్యాంకర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ



ఇందిరాగెలుపు కోసం పని చేయండి

మాజీ జెడ్పీటీసీ జగదీష్ చందర్ రెడ్డి

నవతెలంగాణ- రఘునాథపల్లి

స్టేషన్‌గన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపూరం ఇందిరా గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని స్టేషన్ ఘన్పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఎంపిపి వరలక్ష్మి నరేందర్ యాదవ రెడ్డి లింగాజీ అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలం కన్యాయపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గడపగడపకు వివరిస్తూ అభ్యర్థి గెలుపు కోసం ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రజలు కృషి చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ పూర్వవైభవం వచ్చిందని స్టేషన్ ఘన్పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, సింగపురం ఇందిరా విజయం ఖాయమని వారు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను చైతన్యవంతులను చేస్తున్నామని వివరించారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యదర్శి విజయ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్నటీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ ఐ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ చాలా మంది నిరుపేద విద్యార్థులు స్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని వారికి సకాలంలో అందక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సకాలంలో స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ అందకపోవడంతో నిరుపేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. దానిని ప్రభుత్వం గుర్తించి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షురాలు తేజశ్రీ,నాయకులు రాజేష్ , హేమలత,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకోవాలి

సీఐ సట్ల రాజు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సీఐ సట్ల రాజు అన్నారు. సోమవారం మండలంలోని తాటికొండ గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికలకు ఆటంకం కలిగించినా, ప్రలోభాలకు గురి చేసినా, భయభ్రాంతులకు గురిచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగిచుకునే ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై హరిక్రిష్ణ, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

గిరిజన నిరుద్యోగులు

నవతెలంగాణ-జనగామ

గిరిజన ఆశ్రమ పాఠశాలలో సిఆర్టిల నియామకం వ్యవహారంలో అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన నిరుద్యోగులు కొర్ర దేవ నాయక్, రామ్ ప్రసాద్, ధర్మభిక్షం, సుమన్ స్వామి, యాకన్న, అజ్మీరా సురేష్ నాయక్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ మన్సూరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలు పాటించకుండా ఐటిఏ ఐటిడి అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. నిబంధనలో మేరకు సిఆర్టి ల నియామకం చేపట్టకుండా అవినీతికి పాల్పడిన ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, జనగామ డిటిడిఓప్రేమ కళ రెడ్డి, నర్మెట్ట బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సారయ్యలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఐటీడీఏ లేని జిల్లాకు సెలక్షన్ కమిటీ ఛైర్మెన్ గా కలెక్టర్ అధ్వర్యంలో నియామకం చేపట్టాల్సి ఉంటుందన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా దొంగ చాటున డిడి పోచం, డిటిడిఓ, హెచ్‌ఎంలు కుమ్మక్కై గిరిజన నిరుద్యోగులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐటీడీఏ ఏటూర్ నాగారం పరిధి లోని వరంగల్, హనుమకొండ, జన గామ, ములుగు, భూపాలపల్లి, మహబూబా బాద్ జిల్లాల్లోని 30 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 48 కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయ పోస్టులు నుమంజూరు చేశారని తెలిపారు. ఇందులో 23 మందికి ఎలాంటి నోటిఫికేషన్, సీని యార్టీ లేకుండా ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, జనగామ డిటిడిఓ ప్రేమ కళ రెడ్డి, నర్మెట్ట ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సారయ్య ముగ్గురు కలిసిజనగామ జిల్లాకు మంజూరైన 6 సిఆర్టి పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు. ఒక్కో పోస్టును రూ.1 లక్షకు అమ్ముకొని గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే ఎంపిక చేశారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీని అవే పట్టించుకోలేదని విమర్శించారు. ఇలాంటి అవినీతి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ పదతుల్లో చేర్చుకున్న సిఆర్టి లను తక్షణమే వెనక్కిపంపి జీవో 317 ప్రకారం జనగామ జిల్లాలో ఉన్న గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. కాదని స్థానికేరులు నర్మెట్ట ఆశ్రమ పాఠశాలకు వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నిరుద్యోగులు అజ్మీరా మల్లేష్, శ్రీనివాస్,భూక్యా చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నర్సయ్య మృతి తీరని లోటు : కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు గాదరి నర్సయ్య అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఈరవెన్ను గ్రామ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. సోమవారం తెల్లవారు జామున నర్సయ్య మృతి చెందిన విషయం తెలవగానే ఈరవెన్ను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మృతుడి భౌతికకాయానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి సత్తిరెడ్డి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గోనె అశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పొన్నాల రవి, కోశాధికారి తోడుసు మల్లేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు రాము, కూస సురేష్,అరవింద్, యార నర్సిరెడ్డి, మదర్, ఎండి. రియాజ్,లోంక సురేష్, ప్రభాకర్,గాదరి కుమార్ గాదరి అశోక్,తాటికాయల జానీ,తొడుసు మురళి తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....



బీసీ సీఎంగా ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ

బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజకీయ రంగంలో బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ యే అని ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ మండలంలోని పస్రా గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాస్కర్ రెడ్డి మాట్లాడారు. ములుగు నియోజకవర్గానికి రామప్పకు యునెస్కో గుర్తింపు ములుగులో సమ్మక్క సారక్క వనదేవతల పేరు మీద గిరిజన యూనివర్సిటీని రూ.900 కోట్లతో ప్రకటించారని అన్నారు. వచ్చే రోజుల్లో సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ గుర్తింపు ప్రకటిస్తామన్నారు. ములుగు నియోజకవర్గంలో బీజేపీ విజయకేతనం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేంద్రరావు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కార్యదర్శి కర్ర సాంబశివారెడ్డి ములుగు జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు సంసోత్ రాజన్న నాయక్, గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శిలు మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా అమ్మిన, తయారుచేసిన ఉపేక్షించేది లేదు : ఎస్ఐ షేక్ మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

గుడుంబా అమ్మిన తయారుచేసిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఉపేక్షించేది లేదని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి రాంనగర్ గ్రామాల్లో గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారని సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వ హించారు. నమ్మదగిన సమాచారం మేరకు గ్రామాలకు వెళ్లి తనిఖీ చేయగా ఇద్దరు నిందితులు గుడుంబాతో పట్టుబడ్డారు. చల్వాయి గ్రా మానికి చెందిన బత్తుల వెంకులు 10 లీటర్ల గుడుంబాతో పట్టుకొని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. భాగవత్ లింగమ్మ రాంనగర్ గ్రామా నికి చెందిన వ్యక్తి వద్ద నుండి పది లీటర్ల గుడంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుల ఇద్దరి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



గంగారం బీఆర్ఎస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని గంగారం బీఆర్ఎస్ నూతన మహిళ గ్రామ కమిటీనీ మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ అధ్యక్షురాలుగా నీలాల రమ్య, ఉపాధ్యక్షురాలు మారపాక ప్రమీల, నీలాల సారక్క, ప్రధాన కార్యదర్శి రాజ పోచక్క, కార్యదర్శి నీలాల లక్ష్మి, కోశాధికారి మంతెన రమణ ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా సౌజన్య రెడ్డి మాట్లాడుతూ మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షుడు కుడుదల రాజబాపు, మండల సీనియర్ నాయకురాలు బొల్లం రజిని, నాగరాజు, చిట్యాల సమ్మయ్య, చీర్ల మల్లారెడ్డి, బండం రాజు రెడ్డి, బాపురెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కో కన్వీనర్‌గా నాయిని శ్రీనివాస్

నవతెలంగాణ- కాటారం

అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంథని శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ గా, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాసును నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంపీపీ సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డిలకు నాయిని శ్రీనివాస్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గం లో శ్రీధర్ బాబు గెలుపునకు కృషి చేయనున్నట్లు నాయిని శ్రీనివాస్ వెల్లడించారు.

పల్లా గెలవాలని రూ.4వేలు విరాళం అందజేసిన దివ్యాంగుడు

నవతెలంగాణ - నర్మెట్ట



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొంత మంది ఓటర్లకు డబ్బులు ఇవ్వడం కామనే... అయితే ఎమ్మెల్సీ, ప్రస్తుత జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి నర్మెట మండలం మచ్చుపాడ్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు కల్యాణ్ ఎన్నికల నామినేషన్ ఖర్చుల కోసం రూ. 4 వేల ఇవ్వడం అందరినీ ఆశ్చర్య పర్చింది. అన్ని తెలిసిన పల్లా సార్ లాంటోళ్లు వస్తేనే మా బతుకులు బాగుపడత్తయి..కాబట్టి తన వంతు గా నాకు వచ్చే నెల పింఛన్ ను సార్ కు ఖర్చుల కోసం ఇచ్చానని చెబుతుండడం స్థానికులను ఆలోచింపజేసింది.

రక్తదాతకు ఏసీపీ అభినందన



నవతెలంగాణ-శాయంపేట

36 సార్లు రక్తదానం చేసిన మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన తెలంగాణ జాగతి యువత రాష్ట్ర నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్‌ను పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ అభినందించారు. పరకాల పట్టణంలోని జిఎంఆర్ గార్డెన్ లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల సబ్ డివిజన్ పోలీస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 36 వ సారి రక్తదానం చేశాడు. అమ్మ అశోక్ ను ఏసీపి కిషోర్ కుమార్, పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు మేలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా అన్ని రకాల మేలు జరుగుతుందని ఐకేపీ డీపీఎం జన్ను ప్రకాష్ అన్నారు. మండలంలోని పెంబర్తి, జయగిరి, మడిపల్లి గ్రామాల్లో మహిళా గ్రామైఖ్య సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు 'ఏ' గ్రేడు ధాన్యానికి రూ.2203, కామన్ గ్రేడ్‌కు రూ.2183 ధర ఉంటుందన్నారు. రైతులు ధాన్యంలో తేమ శాతం లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆకుతోట ప్రభాకర్, సీసీ అరుణ, ఏఈఓ క్రాంతికుమార్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, శివ, వీఓఏ మమత, అధ్యక్షురాలు రమ్య, సులోచన, లావణ్య, అహల్య శ్రీదేవి, అనితలు పాల్గొన్నారు.

ఆరూరిని అధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట శాసనసభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ గెలుపు కోసం రాంనగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గ్రామ నాయకులు, ఇంచార్జ్ దుప్పెల్లి కొమురయ్య, బూతు కన్వీనర్ బుర్ర సురేందర్, బొమ్మినేని రంగారెడ్డి, బుర్ర యాదగిరి, ఉ ల్లెంగుల అశోక్, సూరి, ఆకులపేల్లి సాగర్, ఆకులపేల్లి భిక్షపతి, కోతి శీ ను, వార్డ్ మెంబర్ యాకోబు పాల్గొని ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓ టు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేయడం జరిగినది.

పున్నేల్‌లో కదిలిన బీఆర్‌ఎస్ శ్రేణులు ...

గల్లీ గల్లీ తిరిగి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరిన పున్నేల్ గ్రామ ఇంచార్జి, కాజీపేట్ దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మదాసి బాబు, సర్పంచ్ కత్తి దేవేందర్ గౌడ్,జిల్లా కో-ఆప్షన్ ఉస్మాన్,ఎంపీటీసీ చాట్ల అరుణ,మండల ప్రచార కార్యదర్శి తాండ్ర కోమలత , గ్రామ పార్టీ అధ్యక్షులు జిల్లా సూరయ్య, బూత్ కన్వీనర్ లు ఇల్లందుల పూర్ణచందర్, చాట్ల అరుణ్ కుమార్, కునూరి భాస్కర్, వంద ఓట్ల ఇంచార్జి లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, రమేష్ గెలుపు కొరకై ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు.

కాంగ్రెస్ లో చేరిన మాజీ కార్పొరేటర్

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట కు చెందిన బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి 300 మంది కార్యకర్తలతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి జరుగుతుందని పలు పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. కాజీపేటకు చెందిన బిజెపి నాయకులు మాజీ కార్పొరే టర్ గుంటి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల జోరు ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ నేతలు జోరుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కోరారు. నెక్కొండ క్లస్టర్ ఇంచార్జ్, సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ సొసైటీ చైర్మన్ కుమార్ రెడ్డి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, నర్సింహా రెడ్డి, బిక్షపతి, సురేష్, శ్రీనివాస్, బోడుపల్లి రాజు, ఖలీల్, మైదాం రాజు, యాకంతం,కేదారి, రవి, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అలాగే రెడ్లవాడలో క్లస్టర్ ఇంచార్జ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించి ప్రచారం చేపట్టారు. అలాగే ఆయా క్లస్టర్ ఇంచార్జిలు సమావేశాలు నిర్వహించి ప్రచారం చేశారు.

పెండింగ్ డిఎ విడుదల చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

పెండింగ్ డిఎలను విడుదల చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి అన్నారు.డి టి ఎఫ్ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారిలో ఏ .గోవిందరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ బకాయి పడిన 3 డి ఏ లను వెంటనే విడుదల చేయాలని,ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలని, న్యాయపరమైన ఆటంకాలను పరిష్కరించి ప్రమోషన్లు ,బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల వివరాలను యు డైస్ నందు సవరణలు చేసే అధికారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. యాకయ్య ,జిల్లా కమిటీ సభ్యులు సదానందం, రామస్వామి, లింగారెడ్డి, రాంరెడ్డి మండల బాధ్యులు ఆనందాచారి, అశోక్, సర్దార్ రఘవీర్, రమేష్ సత్యనారాయణ, బాలాజీ నాగేశ్వరరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో బీసీలకు పెరిగిన ఆత్మగౌరవం

నవతెలంగాణ-పరకాల

భారతీయ జనతా పార్టీతో బీసీలకు ఆత్మగౌరవం పెరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు , పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసర విజయ్ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ పార్టీ అభ్యర్థి ఎవరైనా సరే అందరం కలిసి గెలిపించుకుంటామని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు ఎంతో మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు ,బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలతో నిరుపేదలను చాలా మోసం చేశారని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ గెలిస్తే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ,డాక్టర్ కాళీ ప్రసాద్, గురు ప్రసాద్, మేకల రాజవీర్, మేఘనాథ్, రాజభద్రయ్య నిరంజన్ ,వీరస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది బీజేపీ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అన్నారు. సూర్యాపేటలో జరిగిన సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బీసీని సీఎంగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలీలో బిజెపి మండల నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయరాకుల మొగిలి, కానుగుల నాగరాజు, ఉప్పు రాజు, సత్యనారాయణ, నరహరిశెట్టి రామకష్ణ, విజయ్, సురేష్, దేవరాజ్,

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : కొండా



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 26వ డివిజన్ పరిధిలో 26వ డివిజన్ కాంటేస్టెడ్ కార్పొరేటర్ మడిపెల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిని కొండా సురేఖ గెలుపు కొర్కై, డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా మా జీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొని వరంగల్ తూ ర్పు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని కొండా సురేఖ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున, తన భార్య గెలుపు కొర్కై మొట్ట మొదటి సారిగా కొండ మురళీ డోర్ టు డోర్ ప్రోగ్రాంలో పాల్గొని ప్రచారం నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 2500 సాయంతో పాటు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనుందని తెలిపారు. రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15000 ఆర్థిక సహాయం, రైతు కూలీలకు రూ.12000ఆర్థిక సాయం, వరి పంటకు రూ.500 బోనస్లుగా అందజేయనున్నారని తెలిపారు. యువ వికాసంతో విద్యార్థులకు రూ. 5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ పాఠశాలలను నిర్మించనుంది. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిరుపేదలకు సొంత ఇంటి నిర్మాణం కోసం 5లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించనుందని. గహజ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వనుంది అని అన్నారు. చేయూత ద్వారా ప్రతి నెలా చెల్లించే పింఛనును రూ. 4000 ఇవ్వనుంది అని అన్నారు. 10లక్షల వరకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించనుంది. వీటితో పాటు పలు సంక్షేమ పథకాలు చేపట్టి రాష్ట్ర అభివద్ధికి తోడ్పడనున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తూర్పు కాంగ్రెస్ నాయకులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.

నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

- **బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం**

నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఈసారి అవకాశాన్ని ఇచ్చి ఆశీర్వదించండని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని ఎల్కుర్తి, నర్సింగరావుపల్లి, సాయి పేట గ్రామాలలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, వారి ఆశయ సాధనలో రైతు సంక్షేమమే ధ్యేయంగా పల్లెలు బాగుంటేనే పట్టణాలు బాగుంటాయని ఉద్దేశంతో అపార భగీరథుడిగా అనేక సంక్షేమ పథ కాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టారని గుర్తు బంగారు తెలంగాణ దిశగా తీర్చిదిద్దేందుకు మరొక అవకాశాన్ని అందివ్వాలని కోరారు. చాలాఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ ప్రజలకు సుస్థిర పాలన అందించేందుకు నాకు అవకాశం ఇచ్చారని అందుకు దాదాపు 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలకు నేను నా జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ ఒక్కసారి మీ ఆధార అభిమానాలు నా పైన ఉంచి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మాటతప్పని మనిషిగా నియోజకవర్గ ప్రజలకు నా శాయశక్తుల నీతి నిజాయితీలతో పని చేస్తానని, ఎవరికి ఎలాంటి తల వంపులు లేకుండా తల ఎత్తుకునే విధంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా వాగ్దానం చేస్తున్నానని అన్నారు. ఈ ఒకసారి అవకాశాన్ని ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ మునిగేల రాజు, సర్పంచులు మామిడి రవీందర్, ఎర్రబెల్లి శరత్, మునిగాల శోభ, ఎల్లమ్మ, ఆ గ్రామాల నాయకులు బేర మధుకర్, సోంపల్లి కరుణాకర్, చాడ కుమార్, బోడ్డు ప్రభుదాస్,రాజ్ కుమార్, విన్ను, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి సీనియర్ నాయకులు కూనురు రాజు మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, కూనురు రాజు, సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యంఎల్సి కడియం శ్రీహరి సమక్షంలో బి.ఆర్ ఎస్‌పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. వారితోపాటు 2 వ వార్డు మెంబర్ ఎరుకొండ సాంబరాజు మరియు చల్ల రాజిరెడ్డి గార్లను కండువా కప్పి ఆహ్వానించారు..

దాస్యం వినయభాస్కర్‌కు మద్దతు

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు తమ పూర్తి మద్దతు తెలపడం జరుగుతుందని జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి మాదిగ అన్నారు. సోమవారం కాజీపేట మీడియా పాయింట్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివద్ధి కొరకు నిత్యం కషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, జరగనున్న ఎన్నికలలో వినయభాస్కర్ ను అధిక మెజారిటీతో గెలిపించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ప్రచార కార్యదర్శి సంపత్, నియోజకవర్గ ఇన్చార్జ్ రామంచ సారంగపాణి, జిల్లా అధ్యక్షులు జేరిపోతుల విల్సన్, కరుణాకర్,దిలీప్,అరుణ్ కుమార్,వినయ్, అరుణోదై, అజయ్,అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ట్రిక్స్ ప్లే చేసినా హ్యాట్రిక్ సీఎం కేసీఆరే



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎవరని కుట్రలు చేసినా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వర్ధన్నపేటలో ఎమ్మెల్యే ఆరు రమేష్‌లు హ్యాట్రిక్ సాధించడం ఖాయమని వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 7వ డివిజన్ వంశరాజ్ నగర్ కాలనీ , బ్లాక్ ఆఫీస్ ప్రాంతం లో మాజీ జెడ్పిటీసీ పాల కుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో భాగంగా కాలనీ వాసులకి అందిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది.

ఈ కార్యక్రమంలో7వ డివిజన్ ఇంచార్జ్ పిన్నింటి వెంకటేశ్వర్ రావు, అధ్యక్షులు ఏలిక ట్టే యకయ్య, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు తిరుపతి సురేష్, బూత్ కన్వీనర్ మోటపోతుల మనోహర్, కో కన్వీనర్ బండారి రమేష్, సాయి, బిఆర్ఎస్ నాయకులు బొంత కాంతం, ఈలబెల్లి ఆనందం, ఏలికట్టే నరేందర్, పదిశాల సతీష్, ఏలికట్టే సుభాష్, వకీలు సోమయ్యా, చెరిపల్లి అజయ్, చెరిపెల్లి సుమన్, అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బీసీని సీఎం చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అన్నారు. సూర్యాపేటలో జరిగిన సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బీసీని సీఎంగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండ ల కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలీలో బిజెపి మండల నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయరాకుల మొగిలి, కానుగుల నాగరాజు, ఉప్పు రాజు, సత్యనారాయణ, నరహరిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ముస్లింలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ పోచమ్మకుంటలోని ఫైన్ ఫంక్షన్ హాల్లో ఈ రోజు గ్రేటర్ వరంగల్ హన్మకొండ 6వ డివిజన్‌కు చెందిన సుమారు 300 మంది మొహమ్మద్ అజాం ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియహొజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వారికి ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టిండు. ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు ఫీజు రీ ఇంబర్స్మెంట్ అందలేదు. ఒక్క డి ఎస్సీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెలలోపే సంక్షేమ పథ కాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జామీర్, ముద సిర్, హబీబ్, సహదాబ్, సాక్లీన్, చోటు, అహ్మద్, ఖాజా, వసీం, సాబీర్, తదితరులు చేరారు.ఈ కార్యక్రంలో వరంగల్ వెస్ట్ ఏఐసిసి ఇంచార్జీ, సంజయ్ జాగీర్దార్, డివిజన్ అధ్యక్షుడు ఏ.శివాజీ, కార్పొ రేటర్ పోతుల శ్రీమాన్, బాబా భాయ్, నసీం జాహన్, రహీమున్నీసా బేగం, గుంటి స్వప్న, బొ మ్మతి విక్రమ్, మీర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ పి. రామకృష్ణ, బిన్నీ లక్ష్మణ్, ఏదులా పురం లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ గుండ్లసింగారం బీసీ కాలానికి చెందిన సుమారు 50మంది యువకులు, నాయకులు బీజేపీ పార్టీ నుండి కేసిఆర్ గారి మ్యానిఫెస్టో 2023 కి ఆకర్షితులై హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నవీన్ యాదవ్, అఖిల్, దశరథ్, ప్రజ్ఞాన్, నాగ చరణ్, శివ, శ్రవణ్ కుమార్, సాయి రామ్, రాజేష్, శివ కోటి, శ్రీకాంత్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గణిపాక విజయ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తికి చెందిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ పినతల్లి పాపిశెట్టి శారద కుటుంబాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. సోమవారం హసన్‌పర్తిలోని మృతురాలి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ముందుగా శారద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మృతురాలి కుటుంబ సభ్యులు పావుశెట్టి సత్యం, పావుశెట్టి రాజు, పావుశెట్టి సుమన్, కనపర్తి సమ్మయ్య, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చకిలం రాజేశ్వర్ రావు, వీసం సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు రాజు, పిట్టల కుమారస్వామి, ఇమ్మడి రాజేందర్, వల్లాల యాదగిరి, గిన్నారపు రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి, గరిగే మురళీ, ఎస్టీ సుధాకర్, గొర్రె రమేష్, పుల్ల నరేష్, తదితరులున్నారు.

నాటు సారా ధ్వంసం



నవతెలంగాణ-గార్ల

నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి పలువురి పై కేసు నమోదు చేసి బైండోవర్ చేసిన ఘటన సోమవారం మండలంలో జరిగింది. గార్ల-బయ్యారం సిఐ బాబురావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంజనాపురంలో నాటు సారా తయారు చేస్తున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి 500 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు చెప్పారు.నాటు సారా తయారీ చేస్తూ పట్టుబడిన నిందితులను తహశీల్దారు ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై బానోత్ వెంకన్న, పోలీసులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ సాధననే ఓంకార్‌కి ఘన నివాళి

నవతెలంగాణ-మట్టెవాడ

కష్టజీవుల పక్షాన తన జీవితాన్ని సర్వం త్యాగం చేసి తెలంగాణా అభివృద్ధికి ప్రజల చైతన్యానికి బీజం వేసిన ఆదర్శ జీవి, అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అని ఆయన ఆశయ సాధనలో భాగంగా మతోన్మాద బిజెపి అవినీతి టిఆర్ఎస్ కాంగ్రెస్‌పార్టీలను తుద ముట్టించాలని ఎంసిపిఐ(యు) హను మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంస రెడ్డి పిలుపునిచ్చారు. అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 15వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో ఓంకార్ భవన్ వరంగల్ రీజినల్ ఆఫీస్ లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాస్ అధ్యక్షతన మనువాదం రాజ్యాంగం ఎన్నికల్లో మన కర్తవ్యం అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఓంకార్ చెల్లెలు మొగిలి నిర్మల, జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగర్జున, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు వక్కళ కిషన్ రమేశ్ మంద భద్రయ్య, ఇంద్రారెడ్డి, చీపురు ఒదయ్య, పార్టి సభ్యులూ జూలూరి ఇందూ, మట్టేడ మొగిలి , మనిమల రాధిక లావణ్య కోమలతదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన అగ్రంపహాడ్ యువత

నవతెలంగాణ-ఆత్మకూర్

బీసీల సంక్షేమం దష్టిలో పెట్టుకుని బిజెపి అధికారంలోకి రాగానే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని అనడంతో యువత బిజెపి లో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన యువత బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో యూత్ నాయకులు మాదాసి మహేందర్, ఆవుల వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో భారీగా యువకులు డాక్టర్ కాళీ ప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ బిజెపి కండువ కప్పి కాళీ ప్రసాద్ స్వాగతించారు. ఈ ఎన్నికల్లో వర్ధాల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని యువత వీర సైనికుల్లా పనిచేసి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, మద్దూరి శ్రవణ్, వెంకటేష్ ,పవన్, తిరుమలేష్, ఓం ప్రకాష్, రేవంత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశం గురు ప్రసాద్, జిల్లా ఆర్టిఐ కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సగర కులస్తుల సమస్యలను మేనిఫెస్టో చేర్చాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సగర(ఉప్పర) హక్కుల సమితి కన్వీనర్ జూకంటి రవీందర్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి , బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గారిని కలసి వారి పార్టీ మేనిఫెస్టో లో సగర (ఉప్పర) కులస్థుల సమస్యలని చేర్చాలని వినతి పత్రం అందచేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ అధిష్టానం దష్టికి తీసుకువెళ్లి సగరులు సమస్యలని పరిష్కరిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నలుబోలా అమరేందర్, వరంగల్ జిల్లా సగర ఉపాధ్యక్షులు నలుబల రవి , సంజయ్ తదితరులు పాలుగోన్నారు.

టీటీలో రాష్ట్ర స్థాయికి ముగ్గురు విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట

ఉమ్మడి వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ జిల్లాస్థాయి క్రీడలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని నవంబర్ 13 నుండి 17 వరకు హైదరాబాదులో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పిఈటి కరిత తెలిపారు. హసన్పర్తి మండలంలోని కిట్స్ కళాశాలలో ఈనెల 29, 30న జరిగిన అండర్ 13 నుండి, అండర్ 19 వరకు వివిధ విభాగాలలో టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్ 15 విభాగంలో పదవ తరగతి చదువుతున్న ఏ.భానుశ్రీ ప్రథమ స్థానంలో నిలిచింది. అండర్ 17 విభాగంలో 8వ తరగతి చదువుతున్న ఎస్. జీవన ప్రథమ స్థానంలో నిలువగా, పదోతరగతి చదువుతున్న ఏ. కీర్తన ద్వితీయ స్థానంలో నిలిచింది. అండర్ 19 విభాగంలో ఎస్.జీవన ప్రథమ స్థానంలో నిలువగా, భాను శ్రీ ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరిని అసోసియేషన్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు ఆకారపు హరీష్, అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నవంబర్ 13 నుండి హైదరాబాదులో జరుగనున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎన్నికయ్యారు. టేబుల్ టెన్నిస్ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, విద్యార్థులకు క్రీడా ప్రావీణ్యం నేర్పించిన పిఈటి కరితను పాఠశాల హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో విజేతలకు ఎమ్మెల్యే అభినందనలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీలలో మెడల్స్ సాధించిన క్రీడాకారులను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీలలో జిల్లాకు చెందిన ఇద్దరికీ మేడల్స్ రావడం హర్షణీయమన్నారు. వీరిలో హసన్‌పర్తికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బోడ యుగందర్ కుమారుడు బోడ విశాల్ కాంస్య పథకం, మౌటమ్ త్రిష బంగారు పతకం సాధించడం జిల్లాకే గర్వకారణమన్నారు. అనంతరం భీమారం నేషనల్ జిమ్ కోచ్ సంఘాల కమల్ మాట్లాడుతూ బెంగళూరులో జరిగే నేషనల్ బెంచ్ ప్రెస్ పోటీలకు వీరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, 1వ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు పుట్ట రవీందర్, రౌతు రమేష్‌యాదవ్, ఆరెపల్లి పవన్, మేకల రమేష్, పెండ్యాల వీనస్‌రాజ్, కొలిపాక శరత్, తాళ్ల కళ్యా ణ్, మోసిన్, పోతరబోయిన విజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి రక్షించాలి : దళిత మహిళా రైతులు



నవతెలంగాణ-పర్వతగిరి

బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతుల అభ్యున్నతి కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కేటాయించిన భూమిని పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చింతపట్ల శ్రీనివాసరావు, సుభాషిని, రమాదేవి అను భూ ఆక్రమణ దారులపై కౌలు, లోన్, పట్టా పాసుబుక్ పేరుతో భూ బదలాయింపు కబ్జా చేసిన దష్త్యా పూర్తిస్థాయిలో తక్షణమే విచారణ జరిపించి, కబ్జా కోరల్లో నుండి భూమిని రక్షించి 40 మంది దళిత మహిళ రైతులకు న్యాయం చేయాలని పర్వతగిరి మండల తహశీల్దార్ టి.వెంకటస్వామి కి సోమవారం ఆయన కార్యాలయం లో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం దళిత మహిళ రైతులు వారి గోడును విన్నవించారు.

అందరికీ ఆదర్శంగా సర్పంచ్ బాలిరెడ్డి



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఆదర్శగ్రామం మరియపురం సర్పంచ్ బాలిరెడ్డి తన ఉదారత గుణంతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు,తండ్రి లేక చదువుకోవాలని పట్టుదల వున్న బిట్ల ఉషారాణి చదువుల నిమిత్తం తనస్వంత కర్చుతో డిగ్రీ చివరి సంవత్సరం ఫీజు, బట్టల కోసం రూ.17వేలు ఆర్థిక సహాయం చేశారు. జిల్లాలో ఎవరైనా తల్లి, తండ్రి లేని పిల్లలు వుంటే వారికి పాఠ్య పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నల్లెళ్ళ స్వప్న, కస్పా రెడ్డి, గంటా శేషగిరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోడపత్రికలు అంటిస్తే కఠినచర్యలు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో అనుమతులు లేని పార్టీల గోడపత్రికలు అంటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎలక్షన్ ఫ్లేయింగ్ అధికారి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో అనుమతులు లేకుండా వాల్‌పోస్టర్లు అంటిస్తే ఎన్నికలకోడ్ ఉల్లంఘించినట్లు అవుతుందని మాకు వచ్చిన ఫిర్యాదు మేరకు మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచార గోడపత్రికలను అంటించినట్లు గమనించి వాటిని పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

నవంబర్ 18న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహా సభ విజయవంతం చేయాలని ఎంఎస్పీ వరంగల్ తూర్పు నాయకులు ఈర్ల కుమార్ మాదిగ అన్నారు. కొండ్రా రాజు మాదిగ ఆధ్వర్యంలో వరంగల్ మండలంలోని పాపయ్య పేట ఓఎస్ నగర్‌లో విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపాకులలు పార్టీలకు అతీతంగా లక్షలాదిగ మంది మాదిగలు తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్న ఆయన హైదరాబాద్ సభను విజయవంతం చేయడానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం కేంద్రంలో నవంబర్ 8న మాదిగల విశ్వరూప సన్నాహక సభకు మహాజన మందకృష్ణమాదిగ హాజవుతారని తూర్పులో వున్నా ప్రతిమా దిగ కుటుంబం నుంచి అంతిమ పోరులో ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ వరంగల్ మండల అధ్యక్షులు గంగరపు మల్లన్న మాదిగ, ఎంఆర్‌పీఎస్ వరంగల్ మండల కన్వీనర్ ఐత క్రాంతి మాదిగ, రాజు మాదిగ, గుర్రపు సంతోశ్ మాదిగ, భాస్కర్ మాదిగ, సారంగం, వంశీ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన గాదరి నరసయ్య అనారోగ్యంతో మరణించగా పార్థివదేహాన్ని సోమవారం నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్‌రావు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎల్ది శ్రీనివాస్, ఇరుకు ప్రభాకర్ రావు, గట్టి సారంగపాణి, జాడి అచ్యుతం, ము నేందర్, అలవాల రమేష్, గుండ్ల యాకయ్య, వేంపల్లి నరసయ్య, కదురు సారయ్య, ముసుకు మోహన్, బానోత్ మల్లేష్, చల్ల రాజు, గంట నవీన్‌రెడ్డి, పెండ్లి రాజు, ఎర్ర వర్ధరాజు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ దరియాతండా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని దరియా తండాలో బిఆర్ఎస్ పార్టీ కమిటీని మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తేజవత్ గోవింద్, ఉపాధ్యక్షుడు భూక్య యాకుబ్, ప్రధాన కార్యదర్శిగా తేజవత్ రమేష్, యూత్ అధ్యక్షుడు తేజవత్ సంతోష్ ను ఎన్నుకున్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన వంగళ మణెమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ అనంత ప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో కన్నెబోయిన వెంకన్న, కర్రే మల్లయ్య, కన్నెబోయిన శ్రీనివాస్, బండి కుమార్, మొగిలి సురేష్, బాధవత్ బొజ్జునాయక్, ఓర్సు రాజు, గండికోట శ్రీను, కుంభ సురేష్, రసాల బుచ్చులు, పాక సాంబయ్య, బంక శ్రీశైలం, అలువాల సురేందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, ఎల్ది శ్రీనివాస్, ఇరుకు ప్రభాకర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, యసి సెల్ అధ్యక్షులు జాడి అచ్యుతం, మునేందర్, అలవాల రమేష్, అయోధ్య నగర్ అధ్యక్షుడు గుండ్ల యాకయ్య వేంపల్లి నరసయ్య, కదురు సారయ్య ముసుకు మోహన్, బానోత్ మల్లేష్, చల్ల రాజు, గంట నవీన్ రెడ్డి, పెండ్లి రాజు, ఎర్ర వర్ధరాజు, తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

పర్వతగిరి : మండలం లోని పర్వతగిరి, అన్నారం షరీఫ్, పెద్ద తండా, ఏబీ తండా, చింత నెక్కొండ, బట్టు తండా, మోత్య తండా, బురుగుమల్ల గ్రామాల నుంచి బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిడిపి కి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు భద్రయ్య,బీఆర్ఎస్ కల్లెడ పిఎసిఎస్ డైరెక్టర్ చిదురు కిష్టయ్య, చిదురు మల్లేశం, నాగుల వీరస్వామి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక స్టేట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ధర్మసేన, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,కుందూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలు దాడి చేస్తే ఎమ్మెల్యే స్పందించరా



నవతెలంగాణ-చెన్నారావుపేట

బీఆర్ఎస్ అగ్రకుల నాయకు లు నా ఇంటి స్థలాన్ని ఆక్రమించు కొని నాపై దాడి చేసి దవడ విరగొడితే టిఆర్ఎస్ పార్టీ నాయకు లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీ క్రియశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న ట్లు తెలంగాణ బీఆర్ఎస్ వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లకొండ కుమారస్వామి సోమవారం మం డల కేంద్రంలోని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాపై, మా కుటుంబంపై భూ కబ్జా దారులు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొని నాపై దాడి చేసి నా దవడ విరగొడితే ఇంత వరకు ఈ దాడిపై బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే పెద్ది సుద ర్శన్‌రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విక లాంగుడినైన తనపై కొందరు బీఆర్ఎస్ నాయకులు చిత్రహింస లతో బాధపెడుతుంటే ఎందుకు ముఖం చాటేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ దౌర్జన్యంపై ఆదుకొనే నాయకులు లేరా? అని రోధించారు. ఈ తక్కువ జాతికి చెందిన వికలాంగులు మీ పార్టీలో ఉం డటం దూర దృ ష్టకరమా? అని ప్రశ్నించారు.

కులంపేరుతో ఓట్లు అడిగేవారికి బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-గీసుగొండ

కుల మతాల పేరుతో ఓట్లు అడుగుతున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే చల్లా అన్నారు. మండలంలోని దస్రుతండా, నందనాయక్ తండాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే తన నివాసంలో బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరలా ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అన్ని విధాల మౌలిక వసతులు కల్పిస్తూ, సంక్షేమ పథకాలతో ఇతర రాష్ట్రాల కితాబులను పొందడానికి కారణం కేసీఆర్ నాయకత్వమే అని కెసిఆర్ ను కొనియాడారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గెలుపును ఆపడం ఏ దుష్టశక్తులు అడ్డువచ్చిన ఆపలేరని ముక్తకంఠంతో అన్నారు. పార్టీలో చేరిన వారిలో బాదావత్ గణేష్, బాదావత్ బాలు, భాను వెంకన్న, బాలాజీ గణేష్, భూక్య బాలు, హలవత్ రాజు, వీరన్న, రమేష్, నరేందర్, సునీల్, విజయ్, హేమంత్ పూర్ణచందర్, అఖిల్, గణేష్, వెంకన్న, రమేష్, సంతోష్, రాజు, ఓంకార్ నరసింహ, రాజు తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మోతిలాల్, జాగతి జిల్లా అధ్యక్షులు యారా బాలకష్ణ, మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, దళితబంధు కన్వీనర్ కోట ప్రమోద్, లెనిన్, జున్నురాజు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దు

నడికుడ : ప్రజల చేతిలో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం తప్పదని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామానికి చెందిన యువత పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక మాధ్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమవంతుగా కషి చేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అందుకు కేసీఆర్ కషి ఎంతో ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకువెళ్లి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారలను సరైన రీతిలో సామాజిక మాధ్యమాల్లో తిప్పికొట్టాలని పిలుపునచ్చారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. పదేళ్ల క్రితం తెలంగాణ ఎట్లా ఉండే,ఇప్పుడు ఎట్లా ఉన్నదో యువత గమనించాలన్నారు. బిజెపి మతరాజకీయాలను,కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకుల సతీష్, రైతు మండల కోఆర్డినేటర్ సూదాటి వెంకన్న, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, యూత్ నాయకులు గుడి కందుల శివ, పోచంపల్లి రఘు, దురిశెట్టి రేవంత్, దాసరపు ప్రేమ్ కుమార్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ-నెక్కొండ

రైతులకు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను మద్దతు ధరకై రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు కోరారు. నెక్కొండ మార్కెట్ పరిధిలోని దుర్గా కాటన్ ఇండస్ట్రీస్, భవాని కాటన్ ఇండస్ట్రీస్ పత్తి మిల్లులను జిల్లా మార్కెటింగ్ అధికారి పాలకుర్తి ప్రసాదరావు సోమవారం సందర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐ కొనుగోలు కేంద్రం (మిల్లులు)వద్ద అమ్ముకొనుటకు అన్ని ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు జేశారు. నెక్కొండ మార్కెట్ కార్యదర్శి కష్ణ మీనన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాదర్‌పేటలో పగలే వెన్నెల



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్యుడి నడ్డి విరుస్తుంటే మరోవైపు వీధిదీపాలు నిర్వహణ లోపం అధికారుల నిర్లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఇష్టారీతిగా పగలనక, రాత్రనక మండల పరిధిలోని ఖాదర్‌పేటలో పట్ట పగలే వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాత్రి కూడా సరిగా పనిచేయని వీధి దీపాలు పట్టించుకోని అధికారులు, పగలు కూడా నిరంతరాయంగా వీధి దీపాలు వెలగడం చూసిన ప్రజలు అధికారుల , ప్రజా ప్రతినిధుల తీరుపై మండిపడుతున్నారు. వీధి దీపాలు నిర్వాణలో చిత్తశుద్ధి లోపించడం కారణంగా కొన్ని ప్రాంతాలలో పగలే వెన్నెల కాస్తుండగా మరికొన్ని ప్రాంతంలో సాయంత్రం 6 గంటలకు వెలుగులు విరజింమాల్సిన వీధి దీపాలు రాత్రి 9 దాటుతున్న వెలగడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్‌వృథా కాకుండా వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టి పగలు వెలగకుండా రాత్రి వేళల్లో వెలిగేలా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానం ఇవ్వాలి



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం,సూర్యతాండా, ఆనంతారం, హర్జాతాండా, దస్రుతాండా, నందనాయక్ తాండాలలో దళిత బంధు చైర్మన్ ప్రమోద్ అధ్యక్షతన యూత్ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చేసిందని ప్రభుత్వాన్ని కొనియాడారు. పరకాలలో ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి,ప్రజలలో చల్లా కు వున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దిగజారుడు తనంతో ఆయన మీద బురద చల్లే ప్రచారాలు చెయ్యడం వారికి తగదని హితవుపలికారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలోకొమ్మాల సర్పంచ్ అంకతి నాగేశ్వరరావు, విశ్వనాథపురం సర్పంచ్ కవిత - రవీందర్,దస్రుతండా సర్పంచ్ కెలోతు స్వామి,లెనిన్,యూత్ కార్యదర్శి అజార్,చల్లా యూవసేన అధ్యక్షుడు మంద రాజేందర్ యూత్ నాయకలు ఇమ్మని వేణు, రాజుకుమార్,ప్రభాకర్, అభిషేక్,అన్వేష్,ప్రసాద్,గొనె నాగరాజు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

54వ డివిజన్‌లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 54 వ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కార్యక్రమంలో భాగంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టం.ఎన్నికలవేళ అభివద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష పార్టీలు. బిజెపి, కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు ఏం అభివద్ధి చేశాయి ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారు.కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణబీజేపీ, కాంగ్రెస్ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం.రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మళ్ళీ భారీ మెజారిటీతో గులాబీ జెండాన్‌ఎగురవేయబోతున్నాం.అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి.బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి. నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల అనగానే ఎక్కడైనా నాయకుడి దగ్గరే డబ్బులు తీసుకుంటారు కానీ అదే నాయకుడికి తిరిగి ఎన్నికల ఖర్చుకు డబ్బులు ఇచ్చే సాంప్రదాయం నా నియోజకవర్గంలో ప్రజలకు ఉండాటం నేను చేసుకున్న అదష్టంగా భావిస్తున్నా.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడానే.ఆలోచించి నన్ను ఆశీర్వదించాలని వినయపూర్వకంగా విన్నవించుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు సిర బోయిన కరుణాకర్, డివిజన్ ఇంచార్జ్ మేకల బాబురావు, డివిజన్ అధ్యక్షులు కేశబోయిన మోహన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కేశోజు వినయ్ కుమార్, మాజీ అధ్యక్షులు, సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు న్యాయం జరగలేదు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించకుండా, పార్టీ సభ్యత్వం లేని ఈ మధ్యకాలంలో పార్టీలో చేరిన కేఆర్ నాగరాజుకు టికెట్ కేటాయించడం తీవ్రంగా బాధించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. 55వ డివిజన్‌లోని కోమటిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విధివిధానాలకు కట్టుబడి పనిచేస్తూ రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క పాదయాత్రలో కార్యకర్తగా ముందుండి నడిచానన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఐదేళ్లు పనిచేసిన వారికే ఎమ్మెల్యేగా అభ్యర్థిగా అవకాశం కల్పిస్తామన్న అధిష్టానం వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ఎక్కడ పనిచేశారన్నారు. పార్టీ సభ్యత్వం కూడా లేని వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం విచారకరమని కార్యకర్తల నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ చేపడతానన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ మార్నేని వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రుపిరెడ్డి సాయిరెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి రమేష్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, నక్క కొమురవెల్లి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, హసన్‌పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాజీపేట్ మండల అధ్యక్షులు తోట్ల వర్ధన్నపేట మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, పర్వతగిరి మండల అధ్యక్షులు అబ్బపురి వెంకటేశ్వర్లు, ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు వడ్డెపల్లి ప్రకాష్, వరంగల్ మండల అధ్యక్షులు జన్ను సుధాకర్, హసన్ పర్తి మండల యూత్ అధ్యక్షులు సౌరం చరణ్, వర్ధన్నపేట మహిళా అధ్యక్షులు కర్ర మాలతీ రెడ్డి, హసన్ పర్తి మహిళా అధ్యక్షులు జోరుక పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి ఇష్టంగా చదవాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి మంచి ఫలితాలు పొందాలని రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్ అన్నారు. మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం మీడియాల సుధాకర్ తండ్రి గోపాలరావు జ్ఞాపకార్థం విద్యార్థులను ప్రోత్సహించి వారి ఉన్నతికి కృషి చేస్తున్న అభినందనీయుడని ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదివి మంచి ఫలితాలు పొందాలని రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్ అన్నారు. మండలంలో ప్రథమ స్థానం సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి భూక్య అఖిల్ కు రూ.10వేలు, ద్వితీయ స్థానం పొందిన చిన్నాల వరుణ్‌కు రూ.5వేలు నగదు బహుమతిగా అందించారు. రాంపూర్ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు రూపంగా ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయల చొప్పున నలుగురికి రూ.12 వేలు, ద్వితీయ స్థానంలో ఒకరికి రూ.3వేల అందించారు. మొత్తం విద్యార్థులకు రూ.30 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.కృష్ణమూర్తి, రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్, మాజీ సర్పంచ్ మీడియాల ప్రభాకర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయబృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి గన్నోజు రాజీనామా



నవతెలంగాణ-పరకాల

టీడీపీ పరకాల ఇన్చార్జ్ గన్నోజు శ్రీనివాస చారి పార్టీకి, సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం పట్టణంలోని స్థానిక సాయిరామ్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలో చేస్తున్న సేవ ఎంతో గొప్పదని తన ఆదర్శాలకే కట్టుబడి 2018 నుండి నేటి వరకు టిడిపిలో ఉన్నత పదవులను చేపడుతూ గడప,గడపకు గన్నోజు కార్యక్రమంతో టిడిపిని బలోపేతం చేశానని తప్పని పరిస్థితుల్లో పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని అన్నారు. రెండు మూడు రోజుల్లో ఏ పార్టీలో చేరేది స్పష్టత ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలువ గండి పరిశీలించిన ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారు మధ్యతరహా ప్రాజెక్టు చలివాగు ప్రధాన కాలువకు పడిన గండిని సోమవారం దేవాదుల ఏఈ అమత్ సందర్శించి పరిశీలించారు. కొప్పుల సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, సామల మధుసూదన్ కాల్వకు పడిన గండికి వెంటనే మరమ్మతు పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఏఈ దష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్ట్ ఆయకట్టు కింద వేసిన వరి పంటలు పొట్ట దశకు వచ్చాయని, మరో రెండు విడుతల నీరు అందిస్తే పంట చేతికి వస్తుందని, లేనియెడల 90 శాతం పంట నష్టం వాటిల్లుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఏఈ అమృత్ ఫోన్లో డిఇ గిరితో మాట్లాడి కాల్వకు పడిన గండికి మరమ్మత్తు పనులు చేపట్టి వరి పంట ఎండిపోకుండా రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీతోనే బడుగుల జీవితాల్లో వెలుగులు



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగుల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతూ వుంటాయని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అధ్వర్యంలో మాల కుల సంఘం తరపున 50 కుటుంబాలు కేఆర్ నాగరాజు, కర్ణాటక రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఏఐసిసి అబ్జర్వర్ ధర్మసేన చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆరుగ్యారంటీ పథకాలగురించి చెప్పారు. ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గం లో ప్రతి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలైన గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, యువ వికాసం, చేయూత 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ,వారికి అవగాహనా కల్పిస్తూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయమని, ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఉండాలని కోరారు. అనంతరం పాదయాత్రలో పాల్గొని అంబేడ్కర్ సెంటర్ లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. తదనంతరం మండలంలోని సెంటర్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,సీనియర్ నాయకులు కుందూరు వెంకట రెడ్డి,నాయకులు రాం చందర్,పూర్ణ చందర్,సునీల్ రావు,సురేందర్ రావు,గంగాధర్ రావు, మాధవరావు, చలపతి రావు, గుగులోతు కిషన్ నాయక్ ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు ....

మండలం లోని దేవిలాల్ తండా గ్రామం శ్రీ దుర్గా మాతను వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు, ఏఐసీసీ అబ్జర్వర్ దర్మసేన సోమవారం దుర్గాదేవి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.